మైనార్టీల మనోభావాలు దెబ్బతినకుండా న్యాయం చేస్తాం: కమిషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని ప్రముఖ ప్రసిద్ధి చెందిన యాకూబ్ సాబ్ మసీదుకు సంబంధించిన గోడను కూల్చివేత కార్యక్రమంలో భాగంగా కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ వివిఎస్ అమీర్ బాబు, అఖిల పక్షం నేతలు, కడప నగర కమిషనర్ సాయి ప్రవీణ్ చందు అందరూ కలిసి ఈ మసీదు యొక్క ప్రాంగణంను అంతా పరిశీలించడం జరిగింది. పరిశీలించిన అనంతరం ముస్లిం మైనార్టీల మనోభావాలు దెబ్బతినకుండా గౌరవిస్తూ సరైన న్యాయం చేస్తామని చెప్పి కడప కమిషనర్ సాయి ప్రవీణ్ చందు హామీ ఇవ్వడం జరిగినది.. ఈ కార్యక్రమంలో వివిఎస్ నిసార్, సలావుద్దీన్, సత్తార్, నజీర్ అహ్మద్, నాజర్ అలీ, ఫరూక్, సయ్యద్ రెహమాన్, ఇమ్రాన్, ముస్లిం మత పెద్దలు మరియు మైనార్టీ నేతలు భారీ సంఖ్యలో పాల్గొని చర్చించడం జరిగింది.

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 16 నవంబర్, 2023 | 8 పేజీలు

రాష్ట్ర ప్రగతే ముఖ్యమంత్రి లక్ష్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: రాష్ట్ర ప్రగతే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసు లు పేర్కొన్నారు. బుధవారం పెనగలూరు మండలంలోని కొండూరు సచివాలయం-2 పరిధిలోని వెలగచర్ల గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమములో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి తో పాటు ప్రజాసంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. అధికారం చేపట్టిన అనతి కాలములోనే గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ తీసుకువచ్చి మెరుగైన పాలన అందిస్తున్నామన్నారు. ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి

-2లో

సంతృప్తికర స్థాయిలో పరిష్కారం అందించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-వేంపల్లె: మండల స్థాయి జగనన్నకు చెబుదాం" కార్యక్రమంలో అర్జీదారులకు పారదర్శకంగా, సంతృప్త స్థాయిలో నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ వి.విజయ రామరాజు అధికారులకు సూచించారు. బుధవారం వేంపల్లె మండల పరిషత్ సభాభవన్ లో.. మండల స్థాయి "జగనన్నకు చెబుదాం" స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు.. జేసీ గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, పులివెందుల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్థానిక సమస్యలు సచివాలయ పరిధిలోనే పరిష్కారం కావాలన్నారు. జిల్లా కేంద్రానికి రాలేని వారి సమస్యలను మండల స్థాయిలో పరిష్కరించే దిశగా.. మండల స్థాయిలో "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించడం జరుగుతోందన్నారు. గ్రామ స్థాయి సమస్యలు.. మండల స్థాయిలోనే పరిష్కారం అయ్యేలా మండల స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజల సమస్యలకు మెరుగైన, వేగవంతమైన పరిష్కారం అందించే దిశగా.. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల అర్జీలకు అధికారులు అందించే పరిష్కార నివేదికలు.. స్పష్టంగా ఉండాలని, ఈ ఒక్కరూ తాత్సారం నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అన్ని శాఖల జిల్లా అధికారులు ఆయా శాఖల సమస్యలను నేరుగా సంబంధిత అధికారులే పరిష్కరిస్తారని.. స్థానిక ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పిటీసీ రవికుమార్ రెడ్డి, ఎంపీపీ లక్ష్మీ గాయత్రి, పట్టణ, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పడకేసిన పర్యాటకం

వెలిగల్లు పార్క్‌లో కానరాని పరిశుభ్రత- అటకెక్కిన ఆట వస్తువులు

దిష్టి బొమ్మలా ఈతకొలను- మరుగదొడ్లు వసతి కరువు

విశాలాంధ్ర-గాలివీడు: అన్నమయ్య జిల్లా గాలివీడు మండలంలోని వెలిగల్లు జలాశయం వద్ద పర్యాటకుల కోసం ఏర్పాటు చేసిన ఉద్యానవనం నిర్వహణ లోపంతో పర్యాటకం పడకేసింది. శ్రీ సత్య సాయి, చిత్తూరు, అన్నమయ్య మూ డు జిల్లాల సరిహద్దు ప్రాంతం కావడం, నిత్యం భక్తులతో కిటకిటలాడే గండి మడుగు క్షేత్రం, పర్యాటకులతో సందడి చేసే వెలిగల్లు జలాశయం అటు పర్యాటకం ఇటు ఆధ్యాత్మిక శోభతో నిత్యం కిటకిటలాడే వెలిగల్లు జలాశయం పార్క్ సరైన నిర్వహణ లేక బోసిపోయిందని పలువురు పర్యాటక ప్రియులు అభిప్రాయ పడుతున్నారు. సెలవుదినాలు, పర్వ దినాలు, ప్రత్యేక రోజుల్లో పర్యాటకుల సందడి హెచ్చుగా వుండటం గమనార్హం. 2019 నుండి 2022 వరకు అప్పటి గుత్తేదారు రూ.4.51 లక్షలకు ఉద్యానవన నిర్వహణ బాధ్యతలు వేలంలో దక్కించుకుని కొన్నాళ్ళు సజావుగా సాగించారు. అయితే కరోనా కారణంగా కొన్నాళ్ళు నెట్టుకొచ్చినా ప్రస్తుతం నిర్వహణ బాధ్యతలు తీసుకోవాలంటే ఆర్ అండ్ బి అధికారులు నిర్ణయించిన ధర రూ.5 లక్షలుగా సిబ్బంది పేర్కొంటున్నారు. అంత ధర వెచ్చించి ఉద్యానవన నిర్వహణ బాధ్యతలు చేపట్టేందుకు ఎవ్వరూ ముందుకు రాకపోవడం తో ప్రస్తుతం నిర్వహణ బాధ్యతలు ప్రాజక్టు అధికారులే చూసుకుంటున్నారు. అయితే పార్క్ లో చిన్న పిల్లలు ఆడుకోవడానికి ఏర్పాటు చేసిన ఊయలలు, స్కేటింగ్, జంపింగ్ వంటి పరికరాలు పూర్తిగా శిధిలావస్థకు చేరి నిరుపయోగంగా మారాయి. అలాగే కూర్చునే బల్లలు పూర్తిగా విరిగిపోయి ధ్వంసమయ్యాయి. మరోవైపు బోటింగ్ కోసం కేటాయించిన బోటు తుప్పు పట్టి మూలకు చేరింది. చిన్నపిల్లల కోసం ఏర్పాటు చేసిన ఈత కొలను చెత్త కుప్పలు, మురికి నీటితో దిష్టి బొమ్మను తలపిస్తోంది. ఉద్యానవ నంలో పేరుకు పోయిన చెత్తకుప్పలు, ఎత్తైన గడ్డి పూచలు పెరిగి అసౌకర్యంగా మారాయి. వాటిని శుభ్రపరిచే క్రమంలో నిర్వాహకులు చెత్తకు నిప్పు పెట్టడంతో బుడిదతో పార్క్ రూపురేఖలే మారిపోయాయి. ఉద్యా నవంలో తొలగించిన వృక్షాలను కలపగా మార్చి పార్క్ లో గుట్టగా వేయడంతో పర్యాటకులకు అసౌకర్యంగా మారింది. మరీ ముఖ్యం గా మరుగుదొడ్లు లేకపోవడంతో మహిళలు, చిన్న పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు వెలిగల్లు పార్క్ పరిశుభ్రత, సౌకర్యాలపై దృష్టి పెట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం: జేసీ

విశాలాంధ్ర -సుండుపల్లి: జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని మండల స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్ తెలిపారు. బుధవారం సుండుపల్లె మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన స్పందనలో జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్ మాట్లాడుతూ సమస్యలను అర్జీల రూపంలో అందజేస్తే పరిష్కారానికి అవకాశంఉంటుందన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు తమ సమస్యలపై అర్జీలను అందజేయగా జాయింట్ కలెక్టర్ వాటిని పరిశీలించి పరిష్కారం కోసం అక్కడే వున్న ఆయా శాఖల అధికారులకు ఇంటి స్థలాలు, పక్కగృహాలు, పెన్షన్ల కోసం కొందరు, మండల కేంద్రమైన సుండుపల్లెతో పాటు, పెద్ద బిల్లిపల్లె గ్రామాలలో మురికి నీటి కాల్వల నిర్మాణం కోసం ప్రజలు తమ వినతి పత్రాలను జాయింట్ కలెక్టర్ కు అందజేసి పరిష్కరించాలని కోరారు. సుండుపల్లె మండల పరిషత్ కార్యాలయం లో జరిగిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం లో రాజంపేట రెవెన్యూ డివిజన్ అధికారి రామ కృష్ణా రెడ్డి, సుండుపల్లె మండల ప్రత్యేక అధికారి గుణశేఖర్ పిళ్ళై, ఎంపీడీఓ రామచంద్ర, తహసిల్దార్ మహేశ్వర రెడ్డి, మండల పరషత్ ఉపాధ్యక్షులు కదిరి చేని రెడ్డెమ్మ, ,మండల పరిధిలోని ఈ ఓ పి ఆర్ డి సురేష్ బాబు, పంచాయతి కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.

జగన్ ఓటమి భయంతోనే

అక్రమ అరెస్టులు

న్యాయ పోరాటం చేస్తాం: టీడీపీ, జనసేన

-5లో

అమ్మవారికి మకర తోరణం బహుకరణ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో వెలసిన మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో పార్వతీదేవి అమ్మవారికి మకర తోరణం బుధవారం బహూకరించారు. పులివెందుల పట్టణానికి చెందిన నొస్సం వరలక్ష్మి, సుబ్బారెడ్డి దంపతులు సమర్పించిన ఈ మకర తోరణాన్ని చైర్మన్ సుధీకర్ రెడ్డి చేతుల మీదుగా అమ్మవారికి అలంకరించారు, ఈ సందర్భంగా మకర తోరణం అందజేసిన దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు పొట్టి పాటి మాధవాచారి, అర్చకులు శివ, రుద్ర మూర్తి, ఈవో వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి అయ్యప్ప ఆలయం ప్రారంభం

విశాలాంధ్ర-పులివెందుల: కేరళ రాష్ట్రం ఎర్నాకులం రాష్ట్రంలోని శబరిమలలో గురువారం నుంచి అయ్యప్పస్వామి ఆలయం ప్రారంభించేందుకు అక్కడి ట్రావెన్‌కూర్ దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతి ఏటా నవబరు 16వ తేదీన అయ్యప్పస్వామి ఆలయం ప్రారంభిస్తారు. ఈ క్రమంలో గురువారం నుంచి అయ్యప్పస్వామిని దర్శించుకునేందుకు భక్తులు సన్నద్ధమయ్యారు. కార్తీకమాసం ప్రారంభంకావడంతో అయ్యప్ప భక్తులు మాల ధారణ చేశారు. ఏటా కార్తీక మాసంలో మాల ధారణ చేసి శబరిగిరీసుని దర్శించుకుని మొక్కులు తీర్చుకోవడం అయ్యప్ప భక్తులకు పరిపాటి. ఈ దఫా కూడా అయ్యప్ప భక్తుల సంఖ్య ఎక్కువ అవుతుందని గురుస్వాములు వెల్లడించారు.

అమ్మవారికి ఆభరణాలు అందజేత

విశాలాంధ్ర-చెన్నూరు : మండలంలోని శివాల పల్లె వద్ద వెలసిన శ్రీ కాశీ విశ్వనాథ స్వామి ఆలయంలోని శ్రీ కాశీ విశాలాక్షి అమ్మ వార్లకు దాత ఇంది రెడ్డి ఈశ్వర్ రెడ్డి, సరస్వతి దంపతులు సుమారు 1,36 వేల రూపాయలు విలువచేసే బంగారు ఆభరణాన్ని ఆలయ చైర్మన్ గొర్రెపాటి శివారెడ్డి ఆధ్వర్యంలో ప్రధా న అర్చకులు లక్ష్మయ్య స్వామి గారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని కోరారు.

కార్డుల బదలాయింపుపై నిరసన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధి 17వ కౌన్సి ల్ వార్డులో నివసి స్తున్న సుమారు 300 మందికి సంబందించి రేషన్‌కార్డులను షాపు నెంబర్ 8 నుండి 7కు మార్చడంతో తాము సమస్యలు ఎదుర్కొంటున్నామని సదరు కార్డుదారులు బుధవారం మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట వార్డు కౌన్సిలర్ ఎరికల్‌రెడ్డి సారధ్యంలో నిరసనకు దిగారు. అనంతరం తాహసీల్దార్ నాగేశ్వర రావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎరికల్‌రెడ్డి మాట్లాడుతూ కార్డులను వేరే షాపుకు బదలాయి చడంట ఎండి యు వాహనాలు నివాసాల వద్దకు రాకపోవడంతో కార్డుదారులు రేషన్‌షాపు వద్దకు వెళ్లాల్సి వస్తోందని ఇక్కడి వారు నడిఊరు వరకు వెళ్లి బియ్యం తెచ్చుకోవడం కష్టసాధ్యంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తదనంతరం తాహసీల్దార్ నాగేశ్వరరావు ఈ విషయంపై ఎరికల్‌రెడ్డితో చర్చించారు. సమస్యను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో వారు అక్కడి నుంచి నిష్క్రమించారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-నందలూరు :: నవంబర్ 14వ తేదీ బాలల దినోత్సవం సందర్భంగా మండలంలోని విస్డం స్కూల్ నందు బాలలకు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ వలిమి రాధ ఆధ్వర్యంలో బాలబాలికలకు ఆటపాటలు నిర్వహించి వారికి బహుమతులను అందజేశారు. అనంతరం పిల్లలకు మిఠాయిలు పంచి వందన సమర్పణ చేయించారు. ఈ కార్యక్రమంలో చొక్కా రాజు వెంకట రవీంద్ర రాజు, ఉపాధ్యాయులు కార్తీక్, త్రివేణి, మస్తానీ, పుష్ప, లక్ష్మీ, గాయత్రి, హసీన్ మరియు తానాజ్ మొదలగువారు పాల్గొన్నారు.

దస్తావేజు లేఖరుల,వెండర్ల సమ్మె కొనసాగింపు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కార్డు ప్రైమ్ 2.0 విధానాన్ని వ్యతిరేకిస్తూ జిల్లాలో దస్తావేజు లేఖరుల స్టాంపు వెండర్ల సమ్మెను కొనసాగిస్తున్నట్లు దస్తావేజులేఖర్ల వృత్తి పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంటి. వేణు గోపాల్, నగర అధ్యక్షులు ఉల్లి. సంజీవ రాయుడులు లేఖరులకు, వెండర్లకు, డిటిపి ఆపరేటర్లకు పిలుపునిచ్చారు. బుధవారం పాత రిమ్స్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖలో నూతనంగా ప్రవేశపెట్టిన కార్డు ప్రైమ్ 2.0 విధానంలో దస్తావేజు లేఖరులు వ్రాసిన దస్తావేజులను పాత పద్ధతిలో రిజిస్టర్ చేసి కక్షిదారులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్టాంపు వెండర్లు డిటిపి ఆపరేటర్లు వేలాదిమంది ఈ వ్యవస్థ పైన ఆధారపడి ఉపాధి పొందుతున్నారని వారి ఉపాధిని రాష్ట్ర ప్రభుత్వం తొలగించడాన్ని ఖండిస్తున్నామని తక్షణం పునరుద్ధరణ చర్యలు చేపట్టకపోతే పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రిజిస్టర్ కార్యాల యాలను దిబ్బందనం చేస్తామని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో ఎగ్గాలు, కృష్ణారావు, లోక నాథం, ఓబులేసు, సురేష్ కుమార్ రెడ్డి, మహేషు, గంగయ్య, గంగాధర్, ఓవి రమణ, రామకృష్ణ, సుబ్బారెడ్డి, వై శ్రీనివాసులు, దస్తావేజు లేఖలు, స్టాంపు వెండర్లు పాల్గొన్నారు.

జగనే రావాలి..జగనే కావాలి : చైర్మన్ హర్షవర్ధన్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్ర భవిష్యత్ కోసం మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని గెలిపించాలని ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. పురపాలికలోని 9వ సచివాలయం పరిధి నడిఊరులో బుధవారం మా నమ్మకం జగనన్నే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు ప్రతి గడపకు వెళ్లి గత ప్రభుత్వ పనితీరు, ప్రస్తుత పరిపాలన తీరును క్షుణ్ణంగా వివరించి ప్రజల మద్దతు కూడగట్టాలన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న జగనన్నకు ప్రజలు భాసటగా నిలవడం ద్వారా మరోమారు రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. అంతకుముందు చైర్మన్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమీషనర్ పగడాల జగన్నాథ్, ఆర్ఓ గంగిరెడ్డి, ఎఈ సురేష్, కౌన్సిలర్లు లక్ష్మీ ఈశ్వరి, వెంకటశివ, పార్టీ సీనియర్ నాయకులు సానేపల్లె మధు సూదన్‌రెడ్డి, జీరెడ్డి మల్లికార్జునరెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర - కమలాపురం : నగరంలోని శ్రీ సత్య సాయి బాబా జడ్పీహెచ్ బాలికల పాఠశాలలో శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి ఆశీస్సులతో టీడీపీ మండల నాయకుడు మీగడ రామసుబ్బారెడ్డి ఆయన కుమార్తె పుట్టినరోజు సందర్భంగా బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు దుస్తులు పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు అంతకుముందే పాఠశాలలో కేకును కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారు సుభాషిని ఉపాధ్యాయులు విద్యార్థినీల తదితరులు పాల్గొన్నారు.

.. ముఖ్యమంత్రి లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)జగనన్న పథకాలకు సంబంధించిన బుక్ లెట్ అందజేసి వారిలో చైతన్యం తీసుకు వచ్చారు. వైస్ ఎంపిపి కొండూరు విజయ రెడ్డి, తహశీల్దారు శ్రీధర్ రావు, ఎంపిడిఓ వరప్రసాద్, హౌసింగ్ ఏఈ హరిప్రసాద్, విద్యుత్ శాఖ షఫీ, డ్వాక్రా కోఆర్డినేటర్ నిరంజన్, వైసిపి మండల కన్వీనర్ కేత చక్రపాణి, జెడ్పిటిసి ఉదయగిరి సుబ్బరాయుడు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సిద్దవరం శ్రీనివాస్ రెడ్డి, బుజ్జిరెడ్డి, శ్రీపతిరెడ్డి, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, గృహసారధులు, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలను తనిఖీ చేసిన ఉపసంచాలకులు

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోన గ్రంథాలయం నందు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథా లయ అధికారి రవిశంకర్ రాజు తెలిపారు. గ్రంథాలయ వారోత్సవ నిర్వహణ తనిఖీ అధికారి ఉపసంచాలకులు శ్రీనివాసులు రెడ్డి మరియు కార్యదర్శి అమీరుద్దీన్‌లు బుధవారం తనిఖీ చేయడం జరిగినది. విద్యార్థినీ విద్యార్థుల ఉత్తమ ప్రదర్శనను తిలకించడం జరిగినది. అనంతరం వారు వేసిన డ్రాయింగ్‌లను చూసి, ప్రశ్నలు వేసి వారి మేధా శక్తిని పరీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతకృష్ణ విద్యాధికారి మరియు ఉపాధ్యాయులు కృపానందం వెంకటసుబ్బయ్య మరియు గ్రంథాలయాధికారి పాల్గొన్నారు.

డిసెంబర్ 3న సచివాలయ ఏఎన్ఎమ్స్ రాష్ట్ర సదస్సు విజయవంతం చేయండి

విశాలాంధ్ర -రాజంపేట: ఏపీ గ్రామ వార్డు సచివాలయ ఏఎన్ఎమ్స్ సమస్యలు పరిష్కారం కోసం డిసెంబర్ 3వ తేదీన విజయవాడ లో జరిగే ఏఎన్ఎమ్స్ రాష్ట్ర స్థాయి సదస్సు ను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తుమ్మల రాధాకృష్ణ సాంబశివ,గ్రామ వార్డు సచివాలయ ఏఎన్ఎమ్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎల్లమ్మ కోరారు.బుధవారం రాజంపేట స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో గ్రామ వార్డు సచివాలయ ఏఎన్ఎమ్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయం ఏఎన్ఎమ్స్ ఆన్ లైన్ యాపులు కారణంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో నెట్ వర్క్ సమస్యలు తలెత్తడం కారణంగా ఆన్ లైన్ లో అప్లోడ్ చేయడానికి ఇబ్బందిగా ఉంటున్నారు.ఒకవైపున అధికారుల వత్తిళ్లు మరోవైపున ఆన్ లైన్ యాపులు కారణంగా మహిళా ఏఎన్ఎమ్స్ అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. యూనిఫాం అలవెన్సులు ఇవ్వాలని, సచివాలయం ఏఎన్ఎమ్స్ ను గ్రేడ్ -3 నుంచి, గ్రేడ్ -2కు మార్చి జీఓ విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంఎస్ రాయుడు, ఏఐటీయూసీ రాజంపేట పట్టణ కార్యదర్శి సికిందర్, ఏఎన్ఎమ్స్ షాహీదా, మాధవి,సుబద్ర, రమాదేవి, శంకరమ్మ, రామలక్ష్మి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాన్ని పరిశీలించిన కేంద్ర అధికారుల బృందం

విశాలాంధ్ర -వల్లూరు : కేంద్ర అధికార బృందం వల్లూరు గ్రామ సచివాలయాన్ని బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. సచివాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసుకొని రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను అన్నిటిని అడిగి తెలుసుకున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను వాటి వివరాలను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గురించి పంచాయతీ కార్యదర్శి శివకుమార్ కేంద్ర బృంద సభ్యులు పటము ద్వారా క్షుణ్ణంగా తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ బృంద సభ్యులు అభిషేక్ రోహిత్ కుమార్ ,భరత్ రోహిత్ ,బ్రిడ్జ్ సతీష్ ,కడప డిఎల్పిఒ మస్తాన్వలి, బద్వేల్ డీఎల్పిఓ రమణారెడ్డి, కోఆర్డినేటర్ సురేష్ కుమార్, పంచాయతి కార్యదర్శి బలరామ్మూర్తి ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం వైకోట గ్రామంలోని గ్రంథాలయంలో బుధవారం లైబ్రేరియన్ మధు ఆధ్వర్యంలో 56వ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఉపాధ్యాయులు మహదేవయ్య, విద్యార్థిని విద్యా ర్థులు పెద్ద సంఖ్యలో పుస్తక ప్రదర్శనలో పాల్గొ న్నారు.ఈ సందర్భంగా లైబ్రేరియన్ మధు మాట్లా డుతూ గ్రంధాలయ సంస్థ చైర్మన్ అదేశాల మేరకు నవంబర్ 14 నుండి 20 వరకు వారం రోజుల పాటు గ్రంధాలయ వారోత్సవాలు జరుగు తాయ న్నారు. వారం రోజులలో విద్యార్థిని విద్యార్థులకు వివిధ రకాల వ్యాచరచన, వక్తృత్వ, చిత్రలేఖన ము, క్యారంబోర్డు, చెస్ తదితర పోటీలు నిర్వహిస్తామన్నారు.విజేతలకు గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు రోజున సోమవారం ప్రముఖులచే విలువైన బహుమతులు ప్రధానం చేస్తామన్నారు.

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై అవగాహన

విశాలాంధ్ర-సిద్ధవటం : మండల కేంద్రమైన సిద్ధవటంలో మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో జవహర్ బాబు అధ్యక్షతన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై వాలంటీర్లకు, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ శంకరయ్య ఈవోపి ఆర్డిపులి రాంసింగ్,జిల్లా పరిషత్ హై స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నవంబర్ 20 తేదీ నుండి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై15 సంవత్సరములు దాటిన క్రీడాకారులకు ఆయా గ్రామ సచివాలయంలో ఆన్లైన్లో అప్లికేషన్స్ స్వీకరించబడునని మండల విద్యాశాఖ అధికారి శంకరయ్య తెలియజేశారు. కబడ్డీ, క్రికెట్, కోకో, ఇతర క్రీడల సంబంధించిన వారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.

రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్ మిట్స్ ప్రతిభ

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ యూఐపాత్ అను అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కంపెనీతో కలిసి హ్యాక్ ఏ బాట్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. ఇందులో రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్‌లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఒక ప్రత్యేకమైన మరియు ఉత్తేజకరమైన అవకాశం అని, ఈ హ్యాకథాన్ లో సుమారు 500 మంది వివిధ బ్రాంచ్ లకు చెందిన విద్యార్థులు ఇందులో పాల్గొన్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి.టెక్ చివరి సంవత్సరము సైబర్ సెక్యూరిటీ చదువు తున్న మహమ్మద్ మతీన్ స్టూడెంట్ డెవలపర్ ఛాంపియన్‌గా వ్యవహరించినట్లు ఆయన అన్నారు. ఈ హ్యాకథాన్ ఇంతటి ఘనత సాధించడానికీ దోహద పడిన సీనియర్ మేనేజర్ ఇంటర్నేషనల్ సెల్ యూ. విజయ లక్ష్మి, సైబర్ సెక్యూరిటీ విభాగాధిపతి డాక్టర్ గంగ దేవి, కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి కి మరియు అధ్యాపకులకు అభినందనలు తెలియజేసారు.

పతి జనసైనికుడికి పార్టీ అండగా వుంటుంది

- రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి

విశాలాంధ్ర-మదనపల్లి: జనసేన పార్టీ ప్రతి జనసైనికుడి కుటుంబానికి అండగా వుంటుందని జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి అన్నారు. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడిగా వున్న బి.ఈశ్వరయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. క్రియాశీలక సభ్యుడిగా ఉన్న ఈశ్వరయ్య కుటుంబానికి పార్టీ అండగా నిలిచింది. ఈశ్వరయ్య సతీమణి రెడ్డెమ్మకు పార్టీ నుండి రూ.50 వేల రూపాయల చెక్ పార్టీ కార్యాలయం నుండి పంపించారు. బుధవారం జనసేన పార్టీ చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర ఆధ్వర్యంలో జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి చేతుల మీదుగా రెడ్డెమ్మకు అందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరామ్ రాయల్, రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర, మండల అధ్యక్షులు గ్రానైట్ బాబు, రెడ్డెమ్మ, నారాయణ స్వామి, పవన్ శంకర, రెడ్డి శేఖర్ రెడ్డి, గంగులప్ప, నరసింహ, సుధాకర్, హరి, నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

నిజం గెలుస్తుంది ప్రజలు టిడిపి వైపే



విశాలాంధ్ర-గుర్రంకొండ: న్యాయం నిజమే గెలుపు దే అంతిమ తీర్పు అని మాజీ ఎంపీటీసీ ఏజాజ్ అహ్మద్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర విభజన అనంతరం రాజధాని హైదరాబాదు నుంచి అమరావతికి మార్చడం కొత్త అసెంబ్లీ హైకోర్టు ఏర్పాటుచేసి దేశంలో నవ్యాంధ్రప్రదేశ్ ఏ రాష్ట్రానికైనా తక్కువ కాదని నిరూపించిన వ్యక్తి చంద్రబాబు అని రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కష్టపడుతూ అనేక కంపెనీలకు ఆహ్వానం పలికారన్నారు. రాష్ట్రంలో ప్రజలు టిడిపి వైపే ఉన్నారని రాబోయే ఎన్నికలలో మంచి ఫలితాలతో చంద్రబాబు సీఎం అవుతారని ఆశాభావం వ్యక్తపరిచారు

నెలసరి సమస్యలపై విద్యార్థినీలకు అవగాహన

విశాలాంధ్ర-పోరుమామిళ్ల: మదర్ థెరెసా ఫౌండేషన్ మరియు ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంయుక్త ఆధ్వర్యంతో కలసపాడు సెయింట్ ఆంటోనీస్ స్కూల్ నందు హెల్త్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ మీద అవగాహన కల్పించి మరియు ఆడపిల్లలందరికీ మెన్స్ట్రుపీడియా కామిక్ అనే పుస్తకాన్ని అందజేయడం అయినది. ఈ కార్యక్రమంలో మదర్ థెరెసా ఫౌండేషన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ చిత్తా మేరి ప్రజ్వాల రెడ్డి ఆడపిల్లలకు నెలసరి సమస్యలపై ఆ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై తీసుకోవాల్సిన ఆహార పద్ధతులపై అవగాహన కల్పించారు. సెయింట్ ఆంటోనీస్ ప్రిన్సిపాల్ ప్రభావతి మాట్లాడుతూ తమ పాఠశాల యందు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన మదర్ థెరెసా ఫౌండేషన్ నిర్వాహకులు చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ నిర్వాహకులు చిత్తా థామస్ రెడ్డి, డాక్టర్ ఏరువగీతలకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినులు, ఉపాధ్యాయిని బృందం పాల్గొన్నారు.

నాణ్యత లేని భోజనం అందిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాధవ్ డిమాండ్

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లి లో ఉన్న హోప్ మున్సిపల్ హై స్కూల్ కోటబిడి లో నాణ్యతలేని భోజనం పెడుతున్న ఇంద్రాణిపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాధవ్ మాట్లాడుతూ కోటబిడి మున్సిపల్ హైస్కూల్లో గత కొన్ని సంవత్సరాలుగా అక్కడ పనిచేస్తున్న ఇంద్రాణి విద్యార్థులకు నాణ్యత లేని భోజనం పెడుతూ అక్కడ విద్యార్థుల యొక్క ఆరోగ్యంతో చెలగాటమాడుతుంది అని అన్నారు. అలాగే ప్రభుత్వం నియమించినటువంటి మెనూ ప్రకారం విద్యార్థికి ఇవ్వవలసి ఉండగా తమ సొంత నిర్ణయం ప్రకారం ప్రభుత్వాన్ని మోసం చేస్తూ తమ స్వలాభం చూసుకుంటున్నారన్నారు. గతంలో కూడా ఇలాగే పలుమార్లు ఇంద్రాణికి అఖిల భారత విద్యార్థి సమాఖ్య విద్యార్థులతో విద్యార్థి తల్లిదండ్రులతో హెచ్చరించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ఆహార శాఖ అధికారులు వెంటనే స్పందించి ఇంద్రాణిపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ అఖిల భారత విద్యార్థి సమైక్యంగా డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు అలా లేని పక్షంలో ఇంకా పెద్ద ఎత్తున విద్యార్థులను కలుపుకొని కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆహార శాఖ అధికారులకు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ నాయకులు వినయ్, కమలాకర్, లూయిసా, భవిత, గంగరాని, సంతోష్, పవన్, కిరణ్ తదితర ఏఐఎస్ఎఫ్ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితుల సమస్యలపై ఎమ్మెల్యే సుధీర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని డాక్టర్ ఎం.వి.రమణారెడ్డి రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రంలోని పలు సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి బుధవారం విజయవాడలోని విద్యుత్ సౌధ కార్యాలయానికి వెళ్లి ఉన్నతాధికారులతో చర్చించారు. ముఖ్యంగా పరిశ్రమ ఏర్పాటుకు భూములు కోల్పోయిన నిర్వాసితుల సమస్యలతో పాటు ఉద్యోగ, కాంట్రాక్టు కార్మికులకు సంబంధించిన పలు అంశాలపై ఎమ్మెల్యే చర్చలు జరిపినట్లు సమాచారం.

ఆంధ్ర ప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీ లోని 6వ సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగన్‌యే ఎందుకు కావాలని కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర మాట్లాడుతూ ఏ రాష్ట్రంలోనూ ప్రజలకు అందుబాటులో ఉండేలా సచివాలయం మరియు వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేయలేదని కేవలం మన ఏపీలో మన జగనన్న ఏర్పాటు చేసి ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడద్దని ఎటువంటి పనైనా తక్షణమే తీరేలా ఒక వ్యవస్థను ఏర్పాటు చేశాడని ఒకప్పుడు లబ్ధిదారుడు ఏదైనా లబ్ధి పొందేందుకు గంటలు తరబడి ప్రభుత్వ ఆఫీసులో చుట్టూ తిరగాల్సి ఉండేదని కానీ జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక అలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజల వద్దకే పాలన అందేలాగా వ్యవస్థను ఏర్పాటు చేశారని తెలియజేశారు ప్రజలందరూ జగనన్న చేసిన సేవను మర్చిపోరాదని తిరిగి 2024 ఎన్నికలలో జగనన్నకు ఓటేసి గెలిపించాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రంగస్వామి మరియు వైస్ చైర్మన్ షరీఫ్ మరియు 11వ వార్డ్ కౌన్సిలర్ ఇంద్ర రమణి మరియు మండల నాయకులు కార్యకర్తలు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

30ఏళ్లు వైఎస్ జగనే ముఖ్యమంత్రి

వైసీపీ మండల జేసీఎస్ కన్వీనర్ దున్నూతల రఘురామిరెడ్డి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కు 30ఏళ్లు ముఖ్యమంత్రిగా కొనసా గుతారని ఇలాంటి ముఖ్యమంత్రి ఈ దేశానికే ఆదర్శమని ఇలాంటి ముఖ్యమంత్రిని మనం మున్పై సంవత్సరాలు ఎన్నుకోవాలని వైసీపీ మండల జేసీఎస్ కన్వీనర్ దున్నూతల రఘురామిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. గతంలో ప్రభుత్వాలు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ వారికే చేసుకునేవారని ఇప్పుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఏ పార్టీ చూడకుండా అర్హులైతే వారికి వచ్చేలా అందించిన ఘనత వైఎస్ జగన్‌దేనన్నారు. నేడు గురువారం నుంచి ఒంటిమిట్ట మండలంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలనే కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమాన్ని మండల వైసీపీ నాయకులు, వైసీపీ కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు, అధికార ప్రతినిధులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొని విజయవంతం చేయాలని ఆయనకోరారు. 17వ తేదీన సాలాబాద్ పంచాయతీలో ఉంటుందని, 20వ తేదీ చింతరాచపల్లె పంచాయతీలో ఉంటుందని, 21వ తేదీ గంగపేరూరు పంచాయతీలో, 22న కొత్తమాదవరం పంచాయతీలో, 23న మంటపంపల్లె గ్రామపంచాయతీలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు పాల్గొనాలన్నారు.

జనసేన టీడీపీ సమావేశం

విశాలాంధ్ర- మదనపల్లి: గురువారం జనసేన, టిడిపి సమన్వయ సమావేశం మధ్యాహ్నం గంగోత్రి కళ్యాణ మండపం వద్ద నిర్వహించినట్లు రాందాస్ చౌదరి ఒక ప్రకటన తెలిపారు. ముఖ్య అతిథులుగా జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, తెలుగుదేశం రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజుజనసేన, టీడీపీ నాయకులు కార్యకర్తలు, వీర మహిళలు అందరూ తప్పక హాజరు కావాలని కోరారు.

తాగునీటి కోసం ధర్నా

విశాలాంధ్ర-రామసముద్రం: తాగునీటి కోసం బుధవారం రామసముద్రం దిగువ పేటకుచెందిన ముస్లిం మహిళలు స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ గడచిన 15 రోజుల నుండి తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి సమస్య పరిష్కరం చాలని పలుమార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదని వాపోయారు. బోరులో నీరు పుష్కలంగా ఉన్న నీరు అందించేందుకు అధికారులు చొరవ చూపకపోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా సంబంధిత అన్నమయ్య జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తాగునీటి సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

జాతీయ లోక్అదాలత్ సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : డిసెంబర్ 9వ తేదీన జరగబోవు జాతీయ లోక్ అదాలత్‌లో సద్వినియోగం. చేసుకోవాలని లక్కిరెడ్డిపల్లి సివిల్ జడ్జి షేక్ హైజున్నిసా తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మొండి బకాయిలు, బ్యాంకు రుణాలు, చిన్న చిన్న తగాదాలు ,పాత కేసులు పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు.

వృద్ధురాలు ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-మదనపల్లి: అనారోగ్యం తాళలేక ఓ వృద్ధురాలు ఆత్మహత్య యత్నంకు ప్రయత్నించిన ఘటన పెద్దమండ్యం మండలంలో బుధవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని కలిచర్లకు చెందిన చౌడప్ప భార్య హేమావతమ్మ (65) గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోంది. బుధవారం వెన్ను నొప్పి అధికం కావడంతో మనస్థాపం చెందిన ఆమె ఇంట్లో ఉన్న విషం తాగింది. గమనించిన కుటుంబీకులు బాధితురాలిని వెంటనే 108లో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు ఆమెకు మెరుగైన వైద్య చికిత్సలు అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటోంది. ఘటనపై పెద్దమండెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర–పులివెందుల: ప్రతి విద్యార్థి గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయులు వెల్లడించారు. పట్టణ పరిధిలోని గ్రంథాలయంలో బుధవారం లైబ్రేరి యన్ కిరణ్ ఆధ్వర్యంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమ య్యాయి. ఈ సందర్భంగా తొలి రోజు అహో బిలాపురం జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు, ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రవిద్యార్థి దశ నుంచే గ్రంథాలయాలకు వెళ్లడం అలవర్చుకోవడం వల్ల విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుంద న్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తొలి రోజు పుస్తక పఠనం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శాంత కుమారి, పద్మా లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ రాజ్యం జగనన్నతోనే సాధ్యం

విశాలాంధ్ర–పులివెందుల: సంక్షేమ రాజ్యం జగనన్నతోనే సాధ్యమని వైసిపి మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని బాకరాపురం సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి అన్న కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మనోహర్ రెడ్డి మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేయడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. నాలుగున్నర ఏళ్ల పాలనలో ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలే ముఖ్య మంత్రి జగన్ సుపరిపాలనకు నిదర్శనంగా నిలుస్తున్నాయ న్నారు. అందుకే ప్రజా సంక్షేమం కోసం జగనన్న మరోసారి ముఖ్యమంత్రి కావాలన్నా ఆకాంక్ష ప్రజల్లో కనిపి స్తోందన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మెన్ డా.వరప్రసాద్, రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగ ధర్,మాజీ మున్సిపల్ చైర్మన్ రుక్మిణి ,వైస్ చైర్మన్ హఫీజ్, లిడ్ క్యాప్ డైరెక్టర్ రాజేశ్వరి, జేసి యస్ పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్లు రాజశేఖర్ రెడ్డి, గండి రాము, పురుషోత్తం, విజయ్ నాయుడు, కోడి రమణ, ఖాదర్ భాష, పద్మనాభ రెడ్డి, కో ఆప్షన్ దాసరి చంద్రమౌళి సచివాలయం కన్వీనర్ లు పాల్గొన్నారు.

బీటెక్ రవిని అరెస్టు చేయడం దారుణం

విశాలాంధ్ర – కమలాపురం : స్థానిక రైల్వే గేట్ సమీపంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా పార్లమెంట్ టీడీపీ మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాషా విలేకరుల సమావేశం నిర్వహించారు బీటెక్ రవి అక్రమ అరెస్ట్ చేయడం చాలా దారుణమని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వం పోలీసు వ్యవస్థను అడ్డంపెట్టు కొని టీడీపీ నియోజక వర్గాల ఇంచార్జీలని నిర్బంధిస్తోందని విమ ర్శించారు. ఒక ప్రక్క ముఖ్యమంత్రి మళ్ళీ 150 సీట్లతో గెలుస్తాం అంటూనే ,మరో ప్రక్క ఓటమి భయంతో ప్రతి పక్షాలను అక్రమ కేసులతో భయ భ్రాంతు లకు గురిచేయాలని చూస్తున్నారన్నారు. ప్రజాక్షేత్రంలో గెలుపు ఓటములు సహజమని గతంలో చంద్రబాబు హయాంలో ఇలా ఎప్పుడూ లేదని తెలిపారు.అధికార పార్టీకి ఇది మంచి పద్ధతి కాదని తీవ్రముగా విమర్శించారు.

నేటి నుంచే సీతారామ లక్ష్మణ విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర– రామాపురం : మండలంలోని ఏకిలపల్లి గ్రామం కదిరివాండ్లపల్లి వీధిలో గురువారం నుంచి శనివారం వరకు సీతా రామ లక్ష్మణ హనుమంతు సామేత శిఖర ప్రతిష్ఠ మరియు సీతారాముల కల్యాణో మహోత్సవం జరుగుతుందని ఆలయ కార్య నిర్వహణకులు తెలిపారు. 16వ తేదీ గురువారం ఉదయం గంగా మానపూజ. ఆలయ ప్రదక్షణ. యాగశాల ప్రవేశం. మహా గణపతి పూజ. షష్టిపూజ వాచకం. నాందిమాత్యకో పూజ. పంచగవ్య ప్రశానం. అభిషేకాలు. అగ్ని ప్రతిష్ఠాదన జరుగుతుంద న్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందచేయడం జరుగుతుంద న్నారు.17న శుక్రవారం పాతకాల పూజ. అభిషేకాలు. జపం దీక్ష మరియు గణపతి కాసిన్యస హెూమాలు. మహా శ్రావణం. ధన్య వాచకం. మంగళహారతి, 18వ తేదీ శనివారం పాతకాల పూజ. ప్రసాద్యసం. నవరత్న పంచలోహ సాహిత్య మంత్రసానం. దేవత మూర్తులకు శిఖర ప్రతిష్ఠ బంబ కళ్యానం ప్రాణ ప్రతిష్ఠ. అలంకరణ అనంతరం సీతారాముల కళ్యాణం. తీర్థ ప్రసాదాలు వినియోగం. అనంతరం అన్నదాన ప్రసాదాలు నిర్వహించడం జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు.

బిటెక్ రవి అరెస్టుకు తొమ్మిది నెలలు పట్టిందా: రెడ్యం

విశాలాంధ్ర–పులివెందుల: నిత్యం ప్రజలకు అందుబాటు లో ఉండే టీడీపీ మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి బిటెక్ రవిని అరెస్టు చేయడానికి తొమ్మిది నెలలు పట్టిందా అని టీడీపీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి ప్రశ్నించారు. సింహాద్రి పురం లోని బిటెక్ రవి స్వగృహంలో బీటెక్ రవి సతీమణి మారెడ్డి లతారెడ్డిని బుధవారం ఆయన పరామర్శిం చారు. జరిగిన విషయాలు అడిగి తెలుసుకుని, వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. బిటెక్ రవి సమీప బంధువు, తెదేపా సీనియర్ నేత అజ్జుగుట్టు రఘునాథరెడ్డి , తెదేపా రాష్ట్ర లీగల్ సేల్ కార్య నిర్వాహక కార్యదర్శి, మాజీ ప్రభుత్వ న్యాయవాది గడ్డా గురప్ప, తెదేపా లింగాల మండల అధ్యక్షుడు ఎమ్మనూరు విశ్వ నాథరెడ్డి, తెదేపా పులివెందుల ఆర్టీఎస్ కోఆర్డినే టర్ కుప్పాల విజయవర్ధన్ రెడ్డిలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ బిటెక్ రవికి బెయిల్ రాకుండా ఉం డేందుకు సెక్షన్ 333ను అదనంగా చేర్చా రన్నారు. ఒకవేళ ఈ కేసులో బెయి ల్ వస్తే జైలు నుండి బయటకు రాకుండా ఉండేందుకు క్రికెట్ బెట్టింగ్ కేసు పెట్టారని ఇది పోలీసుల వింత ధోరణికి, వైసీపీ ప్రభుత్వ పక్షపాత ధోరణికి ప్రత్యక్ష నిదర్శ నమ న్నారు. ఏఎస్ఐకి తీవ్ర గాయాలైయి నప్పుడు ఏనాడు ఆ విషయం పోలీసులు ప్రస్తావిం చలేదని, ఒక పోలీస్ అధికారికి తీవ్ర గాయాలైన ప్పుడు బిటెక్ రవి అందుబాటులో ఉన్నా ఎందుకు అరెస్టు చేయలేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. కాకమ్మ కథలతో బిటెక్ రవిని జైలుకు పంపి భయభ్రాం తులకు గురిచేయాల నుకోవడం పగటికలన్నారు. ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం ఉంటే కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థ తో విచారణ చేయించాలని ఆయన సవాల్ విసిరారు.

నిరంతరం సాధన చేస్తే ఏదైనా సాధ్యమే

విశాలాంధ్ర –రాజంపేట: విద్యార్థులు చదువు తో పాటు సాంకేతిక విజ్ఞానం పట్ల నిరంతరం సాధన చేస్తే ఏదైనా సాధ్యమేనని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ శివ రామిరెడ్డి అన్నారు. బుధవారం రాజంపేట పట్టణ కేంద్రంలోని ఆర్ఎస్ రోడ్డులో ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలలో నాసా కిట్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ర్థులు చిన్నతనం నుండే సైన్స్ పట్ల అవగాహన పెంచు కోవాలన్నారు. ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్తగా ఎదిగి దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకు రావాల న్నారు. నాసా లో పాలుగోన్న వంద మంది విద్యార్థులకు కిట్స్ పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నాసా పోటీలో పాల్గొనే విద్యార్థులు మంచి ప్రతిభను కనపరిచి పాఠశాలకు జాతీయ స్థాయి లో పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, అందుకు తగ్గట్టు ఉపాధ్యాయులు తల్లి దండ్రులు విద్యార్థుల ను తీర్చి దిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో అకాడమిక్ కో ఆర్డినేటర్ కుటుంబరావు, వైస్ ప్రిన్సిపాల్ అనూష, డీన్ వెంకట సుబ్బయ్య , సి ఇంచార్జి శ్రీనివాసులు, నాసా ఇంచార్జి శ్వేత, తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

యల్లటూరు శ్రీనివాసరాజును కలిసిన కాపు సంక్షేమ సంఘం నాయకులు

విశాలాంధ్ర –రాజంపేట: రాజంపేట పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి యల్లటూరు భవన్, జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం అన్నమయ్య జిల్లా కాపు సంక్షేమ సేన వర్కింగ్ ప్రెసిడెంట్ బుద్దా శరత్‌బాబు రాజంపేట నియోజ కవర్గ జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రాజం పేట నియోజ కవర్గంలో జనసేన పార్టీ కోసం బలోపేతం కోసం చేస్తున్న కృషిని అభినందించి, రాజంపేట నియోజక వర్గంలో కాపు సంక్షేమ సేన రాష్ట్ర అధ్యక్షులు హరిరామ జోగయ్య ఆదేశాల మేరకు జనసేన పార్టీ కోసం రాజంపేట నియోజక వర్గ నాయకులు యల్లటూరు శ్రీనివాస రాజు కోసం బూత్ లెవల్ నుండి ప్రతి కార్యకర్త పనిచేసి రాబో యే ఎన్నికలలో రాజంపేట లో జనసేన పార్టీ గెలుపు కోసం ప్రయత్ని స్తామని తెలిపారు. జనసేన పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలు ఉన్నత విద్యావంతులు కావాలని ఎంతో సేవ చేయాలని ఈ సందర్భంగా మాట్లాడారు. రానున్న ఎన్నికలకు రాజకీయంగా తమ సంపూర్ణ మద్దతు ఎప్పుడూ ఉంటుందని తెలిపారు.ఈ కార్య క్రమంలో ఆకుల చలపతి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజా వేదిక

విశాలాంధ్ర–సిద్దవటం : సిద్దవటం గ్రామపంచా య తీ బీసీ బాలుర వసతి గృహ ప్రాంగణంలో మండలం లోని 18 గ్రామ పంచా యతీల ఉపాధి హామీ పను లపై ప్రజా వేదిక కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి అడిషనల్ పీడీ నాగరత్నమ్మ,జిల్లా విజిలెన్స్ అధికారి యోగాంజ నేయరెడ్డి,మండల అభివృద్ధి అధికారి జవహర్ బాబు,ఈవోపిఆర్డి పులి రాంసింగ్,పంచాయతీరాజ్ ఏఈ సుబ్రమణ్యం, హౌసింగ్ ఏఈచెన్నయ్య ఏపీవోలు, నరసింహులు, శివ శంకర్ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామపం చాయతీ సెక్రటరీలు, తది తర సిబ్బంది సమావేశంలో పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా సమావేశంలో ఏపీ ఓ నరసింహులు మాట్లా డుతూ 18 గ్రామపంచా యతీలో ఉపాధి హామీ పనులకు 4కోట్ల,84లక్షల రూపాయ లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. రికవరీలో భాగం గా 10,400 రూపాయలు చేశామన్నారు. మాధ వరం గ్రామ పంచాయతీ నందు రికవరీ 4000 రూపాయలు చేశామన్నారు. చిన్న చిన్న సమస్యలు తప్ప పెద్దగా ఏమీ లేవని తెలియజేశారు.

అనాథలకు అపన్న హస్తం

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలాజీ జిల్లా రేణిగుంట సమీపంలోని అనాథ బాలల ఆశ్రమం అక్షయ క్షేత్రం మరియు పాపా నాయుడుపేటలోని శ్రీ లక్ష్మీనరసింహ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆశ్రమా నికి అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు మండలం రెడ్డివారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గాంధీ నగర్ లోని విజ్ డమ్ సిబిఎస్ఇ పాఠశాల యాజ మాన్యం విలువైన బియ్యం, దుప్పట్లు, బట్టలు, ప్రెషర్ కుక్కర్ పంపిణీ చేసి దాతృత్వాన్ని చాటుకు న్నారు. ఈ సందర్భంగా విజ్ డమ్ సిబిఎస్ఇ పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ప్రదీప్ మాట్లాడుతూ మనిషిని పరిస్థితులు ఏ స్థాయికి చేరుస్తాయో ఎవరు ఊహించలేరన్నారు. పుట్టుక తోనే ఎవరు ఆనాథలు కాదని పరిస్థితుల ప్రభావం వలన అనా థలు అవుతారని, అలాంటి వారికి చేయూతను అందించడమే మన బాధ్యత అన్నారు. అభాగ్యుల ను చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరిం చి చేయూతనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రియాంక, అడ్మిన్ డైరెక్టర్ మదన్ మోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజ్ఞానాన్ని పెంపొందించేవే గ్రంథాలయాలు

విశాలాంధ్ర –రాజంపేట: విజ్ఞానాన్ని పెంపొందిం చేవే గ్రంథాలయాలు అని రాష్ట్ర పౌర గ్రంథాల యాల ఉప సంచాలకులు శ్రీనివాసులు రెడ్డి అన్నారు. బుధవారం 56వ గ్రంథాలయ వారోత్స వాల్లో భాగంగా రాజంపేటలో ఉన్నటువంటి గ్రంథాలయానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలను చదవడం జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. అనంత రం జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ వారోత్సవాలు ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరు గుతాయన్నారు. వారం రోజులు పాటు విద్యార్థు లకు డ్రాయింగ్ పోటీలు, మ్యూజికల్ చైర్స్, వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థు లకు బహుమతులను ప్రధానం చేయడం జరుగు తుందన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి రామనాథరెడ్డి, పాల్గొన్నారు.

బీటెక్ రవి అక్రమ అరెస్ట్ హేయం

విశాలాంధ్ర– చెన్నూరు : వైసిపి ప్రభుత్వం పోలీసు వ్యవస్థను అడ్డంపెట్టుకొని తెలుగుదేశం పార్టీ నియోజక వర్గాల ఇంచార్జీలని నిర్బంధిస్తోందని యామల మణికం ఠ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒక ప్రక్క ముఖ్య మంత్రి మళ్ళీ 150 సీట్లతో గెలుస్తాం అంటూనే మరో ప్రక్క ఓటమి భయంతో ప్రతి పక్షాలను నాయకులను అక్రమ కేసులతో భయ భ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారన్నారు. ప్రజాక్షేత్రంలో గెలుపు ఓటము లు సహజమని గతంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు హయాంలో ఇలా ఎప్పుడూ లేదని రాబోయే 2024 ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ గెలవడం ఖాయమని పులివెందల నియోజ వర్గం నుంచి ఎమ్మెల్యేగా బీటెక్ రవి గెలవడం తథ్యం. ఆయన విజయాన్ని ఎవరు ఆపలేరని యామల మణికంఠ అన్నారు.

26న రజక ఆత్మగౌరవ సభ

విశాలాంధ్ర – వల్లూరు : గుంటూరు లోని నాగార్జున యూనివర్సిటీ సమీపంలో ఈ నెల 26 జరిగే రజక ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని కడప జిల్లా రజక సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు చెన్నూరు శ్రీనివాసులు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని వల్లూరు రజక కాలనీ నందు గోడపత్రాలను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజక జాతి కోసం రాష్ట్ర అధ్యక్షులు పాతపాటి అంజిబాబు చేస్తున్న కృషి తమవంతు మీరందరూ సభకు హాజరుకావాలని కోరారు. రజక సోదరులందరూ మహా సభకు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రజక ఉద్యోగ సంఘం నాయకులు సురేంద్ర,వేణు మాయల్, వల్లూరు రజక నాయకులు రవి, చెన్నాయుడు ,శ్రీను, చిన్నప్ప, వెంకటసుబ్బయ్య, ప్రశాంత్, హరి, రాము పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి తోడ్పడండి

మెయిన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బిరెడ్డి

విశాలాంధ్ర- యర్రగుంట్ల : విజ్ఞానాన్ని పెంచే గ్రంథాలయాలను అభివృద్ధి పరచే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆ దిశగా దాతలు సైతం తమ సంపూర్ణ సహకారాలు అందించాలని స్థానిక ముద్దనూరు రోడ్డులోని మెయిన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బిరెడ్డి పేర్కొన్నారు. బుధ వారం శాఖ గ్రంథాలయంలో 56వ జాతీయ వారోత్సవాల నేపథ్యంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిం చారు. విద్యార్థు లకు ఇక్కడ పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం హర్షనీయ మన్నారు. విద్యార్థులు గ్రంథాలయంలో సభ్యత్వం పొంది పుస్తక పఠనంపై మక్కువ పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకురా లు ఉమాదేవితో పాటు మెయిన్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సజ్జలను కలిసిన మురళీధర్‌రెడ్డి

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: ప్రభుత్వ సలహా దా రులు సజ్జల రామ కృష్ణారెడ్డిని మాజీ ఎమ్మెల్యే కీ.శే డా.ఎంవీఆర్ తనయుడు మల్లెల మురళీధర్‌రెడ్డి, మల్లెల ఉమా మురళీధర్ రెడ్డి కుమారుడు గౌతంరెడ్డిలు బుధవారం కలిశారు.

భవననిర్మాణ కార్మికుల కార్యవర్గం ఏర్పాటు

విశాలాంధ్ర- కొండాపురం: కొండాపురంలోని ఏఐటీయూసీ కార్యాలయం నందు ఏఐటియూసీ జిల్లా ఉపాధ్యక్షులు చాంద్‌బాషు, జమ్మలమడుగు ఏరియా సహాయకార్యదర్శి బహదూర్ షా, సీపీఐ మండల కార్యదర్శి మనోహర్‌బాబు, ఏఐటియూసీ అధ్యక్షుడు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి వెంకటరమణల ఆధ్వర్యంలో బుధవారం భవననిర్మాణ కార్మికుల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యవర్గంలో గౌరవాధ్యక్షునిగా టి.వెంకటరమణ, అధ్యక్షునిగా వి.రామాంజినేయులు, ప్రధాన కార్యదర్శిగా జి.వెంకటేష్, ఉపాధ్యక్షులుగా నాగేష్, మద్దిలేటి, నాగార్జున, సహాయకార్యదర్శులుగా నాగరాజు, గోరె, రామ్మోహన్ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల కోసం నిరంతరం పోరాటం చేస్తామని, కార్మికుల డిమాండ్ పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

జగన్ ఓటమి భయంతోనే అక్రమ అరెస్టులు

న్యాయ పోరాటం చేస్తాం: టీడీపీ, జనసేన

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైఎస్ జగన్మోహన్ రెడ్డి రానున్న ఎన్నికల్లో ఓటమి భయంతోనే టిడిపి నేతలను, నాయకులను అక్రమ అరెస్టు చేయి స్తున్నారని, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, పొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి అక్రమ అరెస్టులను టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, జనసేన జిల్లా ఇన్చార్జి సుంకర శ్రీనివాస్‌లు తీవ్రస్థాయిలో ఖండించారు. గాయత్రి టవర్స్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జనవరి 26న మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి,అధికారులపై దురు సుగా ప్రవర్తించారని బెయిలబుల్ కేసు పోలీసులు నమోదు చేశారన్నారు. పది నెలల నుండి ఆయన కన్నా కనబడ లేదా అని వారు పోలీసులను నిలదీశారు.కొప్పర్తి వద్ద కారులో వెళుతున్న బిటెక్ రవిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, స్టేషన్కు తరలించకుండా గంటపాటు ఎక్కడికి తీసుకెళ్లారని వారు ప్రశ్నించారు. ఆలంకానుపల్లి వద్ద పాడు బడ్డ నివాసాల్లోకి తీసుకువెళ్లి అరాచ్మెంట్ చేసినట్లు, తీసుకువెళ్లిన పోలీసుల సెల్ ఫోన్ల తో పాటు తమ వద్ద పక్కా సమాచారం ఉందన్నారు. చెయ్యని నేరాన్ని ప్రవీణ్ పై అక్రమ కేసులు పెట్టడం వైకాపా ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని భయభ్రాంతులకు గురిచేస్తుందని వారు ఆరోపించారు. అసలు బీటెక్ రవి సెల్ ఫోన్ ఆఫ్ చేయాల్సిన అవసరం పోలీసులకు ఎందుకు వచ్చిందని వారు అనుమానాన్ని వ్యక్తపరిచారు. పోలీసులు రాజ్యాంగబద్ధంగా విధులు నిర్వహించాలని, చట్టాన్ని ఉల్లంఘించి వైకాపాకు తొత్తులుగా విధులు నిర్వహిస్తే శిక్ష తప్పదని వారు హెచ్చరించారు. జగన్ తప్పు తెలుసుకుని బె షరతుగా బీటెక్ రవి, ప్రవీణ్ కుమార్ రెడ్డి లను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర నాయకులు గోవర్ధన్, హరి ప్రసాద్, నగర అధ్యక్షుడు శివ కొండారెడ్డి, జిలాని భాష పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో అన్ని రకాల వైద్య సేవలు : ఎంపీపీ

విశాలాంధ్ర- చెన్నూరు : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ బి. చెన్నారెడ్డి, పి హెచ్ సీ కమిటీ చైర్మన్ ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్‌లు అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో సముదాయంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వారు ఆసుపత్రి అభి వృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు బాధ్యతాయుతంగా పనిచేయడం జరుగుతుందని, అలాగే మండలంలోని గ్రామపంచాయతీలలో ఉండే ఆరోగ్య ఉప కేంద్రాలను కూడా అభివృద్ధిపరిచి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా 12 మందికి కంటి చికిత్స నిమిత్తం మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జిల్లా ఆసుపత్రులకు పంపించడం జరిగిందన్నారు. దీంతో వారందరికీ కంటి చూపు వచ్చే విధంగా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి సహకారంతో, ప్రజలకు ఎటువంటి మందులు కొరత లేకుండా ప్రతి ఒక్కరికి మందులతో పాటు, వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడంతో చుట్టుపక్కల గ్రామాలతో పాటు చెన్నూరు కు చెందిన వారు కూడా 80 మంది నుండి 100 మంది వరకు ఓపికి రావడం జరుగుతుందని వారు తెలియజేశారు. ప్రజలు ఇంకా దీనిని పూర్తిస్థాయిలో ఉపయోగించు కోవాలని వారు తెలిపారు. అంతేగాకుండా ఇక్కడ ఓపితో పాటు, ప్రతి సోమవారం చర్మవ్యాధుల డాక్టర్, జనరల్ మెడికల్ డాక్టర్ అందుబాటులో ఉంటారని, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని మండల ప్రజలు పీహెచ్సీ వైద్య సేవలు ఉపయోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీకృష్ణ, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ, చల్లా వెంకటసుబ్బారెడ్డి వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బీటెక్ రవి అరెస్ట్ అక్రమం: మాజీ ఎమ్మెల్యే వరద

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: బీటెక్ రవి అరెస్టును మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ఖండించారు. బుధవారం నెహ్రూ రోడ్డులోని తన కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ బీటెక్ రవిని పులివెందులలో తెల్లవారుజామున అరెస్ట్‌చేయడం తగదన్నారు. జనవరి 25వ తేది లోకేష్ పర్యటన సందర్భంగా బీటెక్ రవి అనుచరులు పెద్దఎత్తున రావడంతో బీటెక్ రవికి పోలీసులకు మాటల యుద్ధం జరిగిందన్నారు. బీటెక్ రవిపై వల్లూరు పోలీస్‌స్టేషన్ 324కేసు నమోదు చేశారని, అయితే 10 నెలల తరువాత ఆ కేసులో బీటెక్ రవిని అరెస్ట్‌చేసి రిమాం డ్‌కు పంపడం ఏమిటని ప్రశ్నించారు. బీటెక్ రవి నిరంతరం ప్రజలలో ఉం టూ, పబ్లిక్ మీటింగ్‌లలో పాల్గొంటున్నప్పటికి మంగళవారం అర్ధరాత్రి అరెస్ట్ చేయడం వెనుక ముఖ్యమంత్రి సొంత నియో జిక వర్గంలో అడ్డుఅదుపు లేకుండా చేసుకునేందుకే బీటెక్ రవి అరెస్ట్ అని అన్నారు. బీటెక్ రవి రాష్ట్ర టీడీపీ, జిల్లా టీడీపీ శ్రేణులు అండగా ఉంటామ న్నారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్‌చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, ఘంటసాల వెంకటేశ్వర్లు, వెంకటకొండయ్య, శివారెడ్డి, ఎర్రన్న పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఆర్డీఓకు ఆహ్వానం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం నందు వెలిసిఉన్న శ్రీ కనుమ పోలేరమ్మ వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి 17, 18, 19న జరగబోయే మహోత్సవానికి రావాలని బద్వేల్ ఆర్డీఓ వెంకటరమణకు ప్రత్యేకంగా ఆహ్వానాన్ని దేవదాయశాఖ జిల్లా అసిస్టెంట్ కమీషనర్ మరియు బ్రహ్మంగారి మఠం దేవస్థానం ఫిట్‌పర్సన్ శంకర్‌బాలాజి ప్రత్యేకంగా ఆహ్వానించారు.

14 ఏళ్ళు సీఎంగా ఉండి రాష్ట్రానికి చంద్రబాబు ఏం చేశారు?

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలని వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్ అన్నారు. బుధవారం వై యస్ ఆర్ సీపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగనే ఎందుకు కావాలి అని టిడిపి నాయకులు ప్రశ్నించడం సరికాదన్నారు. వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకే నేరుగా చేరుతున్నాయన్నారు. రహదారులు, సచివాలయాలు, ఆర్బీకే సెంటర్లు, ఆరోగ్య కేంద్రాల నిర్మాణంతో అభివృద్ధిని అందలమెక్కించారన్నారు. ఫలితంగా టిడిపి పాలన కంటే వైఎస్ఆర్‌సిపి పాలనలోనే జిఎస్‌డిపి పెరిగిందని, విద్యా వ్యవసాయ, ఆరోగ్యం వంటి రంగాలలో రాష్ట్రం ఎంతో ప్రగతిని సాధించింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గణాంకాలే ఇందుకు తార్కాణం అన్నారు. జగన్ పాలనలో రాష్ట్ర ఇంత ప్రగతి సాధించింది కాబట్టి ప్రజలు మళ్లీ ఆయనే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నారన్నారు. దీన్ని జీర్ణించుకోలేని టిడిపి నాయకులు రాష్ట్ర ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక రామేశ్వరం బాలబాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బుధవారం వసంతపేట మున్సిపల్ హైస్కూల్ నందు విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. 6, 7వ తరగతి విద్యార్థులకు క్విజ్ పోటీలు, 8, 9వ తరగతుల విద్యార్థులకు పచ్చదనం-పరిశుభ్రత అనే అంశంపైన డ్రాయింగ్ పోటీలు, 10వ తరగతి విద్యార్థులకు మీకు నచ్చిన నీతి కథ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు 89మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ఇంచార్జ్ హెడ్‌మాస్టర్ శ్రీనివాసులరెడ్డి, ఉపాధ్యాయులు నరేష్, మురళీధర్, వెంకటసుబ్బయ్య, గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీంసాహెబ్, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించండి: ఆర్డీఓ

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని గ్రామాలవారీగా ప్రజాసమస్యలు పరిష్కరించాలని, భూఅక్రమణలు జరగకుండా వీఆర్వోలు, అధికారులు దృష్టి పెట్టాలని బద్వేల్ ఆర్డీఓ వెంకటరమణ బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ప్రతి విశయం తమ దృష్టికి వస్తున్నాయని, రైతుల యొక్క సమస్యలను పరిష్కరిం చి రైతులకు కార్యాలయం చుట్టూ తిప్పుకోకుండా సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని, అక్రమా లకు గురికాకుండా వీఆర్వోలు దృష్టి పెట్టాలన్నారు. అక్రమాలకు గురైన ప్రాంతాలలో ఆ వీఆర్వోలపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. భూసమస్యలు అధికంగా ఉన్నాయని సమస్యలు పరిష్కరించేవిధంగా తహసీల్దార్ దృష్టిపెట్టాలని, బి.మఠం రెవెన్యూపై జిల్లా వ్యాప్తంగా చెడ్డపేరు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే అధికారి సాంబశివారెడ్డి, వీఆర్వోలు, సచివాలయం సర్వేయర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు చేసుకోండి:ప్రిన్సిపాల్

విశాలాంధ్ర-పీలేరు: స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి.వసంతమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృక్షశాస్త్రం బోధించడానికి అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ఎమ్మెస్సీ బాటనిపూర్తిచేసిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఈనెల 17వ తేదీన తమ ఒరిజినల్ జిరాక్స్ సర్టిఫికెట్లతో కళాశాలలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ వసంతమ్మ తెలిపారు.

బాల్యవివాహాల నిరోధక చట్టంపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-కలికిరి: కలికిరి మండలంలో బాల్య వివాహాల నిరోధక చట్టంపై ప్రాథమిక ఉన్నత కళాశాల ప్రధానోపాధ్యాయులు మరియు ప్రధాన చార్యులకు అవగాహన సదస్సు ఎంపీడీవో ఆఫీస్ నందు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీడీవో గంగయ్య మాట్లాడుతూ బాల్యవివాహాలు మండలంలో జరగకుండా అరికట్టాలని కోరారు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తమ తమ పాఠశాలలో పిల్లలందరికీ బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలన్నారు. సిడిపిఓ భారతి మాట్లాడుతూ బాల్యవివాహాలు జరిగితే అనేక కష్ట నష్టాలు కు గురికావాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేంపల్లి సూర్జహాన్, జడ్పిటిసి పద్మజ, తాసిల్దార్ భాగ్యలత, ఎంఈఓ కరీముల్లా 1 ,నాగార్జున 2, ఈ ఓ ఆర్ డి పరశురాం, ప్రధాన ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి బెదిరింపులు ఇక చెల్లవు

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-వాల్మీకిపురం/పీలేరు: ప్రభుత్వం ఏర్పాటైనప్పటినుండి ఇప్పటివరకు వైకాపా నాయకులు బెదిరింపులు దౌర్జన్యాలతోనే కాలయాపన చేశారని ఇక చెల్లుబాటు కాదని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం చింతపర్తి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన తెలుగుదేశం పార్టీ మండల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.సమావేశానికి విచ్చేసిన కిషోర్ కుమార్ రెడ్డిని పార్టీ నాయకులు కార్యకర్తలు గజమాలతో స్వాగతించి బాణాసంచా పేల్చారు. ఈ సమావేశంలో కిషోర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు, వైకాపా ప్రభుత్వం చేస్తున్న దాడులు పెడుతున్న కేసులు అన్ని భరిస్తూ ఉన్నారని అన్నారు. కార్యకర్త మొదలు జాతీయ అధ్యక్షుడైన నారా చంద్రబాబు నాయుడు పై ఎన్ని రకాలుగా ఇబ్బంది పెడుతూ కేసులు పెడుతున్నా విషయాలను వివరించారు. అనంతరం గ్రామాల వారీగా పార్టీ క్లస్టర్,బూతు కమిటీలతో నాయకులతో విడివిడిగా సమావేశం నిర్వహించి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కంభం నిరంజన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు సాకిరేవు పల్లె కృష్ణారెడ్డి,వల్లిగట్ల వెంకటరమణ, మైనార్టీ యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు సయ్యద్ బాషా,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ముని వెంకటరమణ,నాయకులు శేషాద్రి రెడ్డి,గుడ్డి రెడ్డి గారి చంద్రశేఖర్ రెడ్డి, రాజేంద్ర ఆచారి కోసూరి చంద్రమౌళి, ద్వారకనాథరెడ్డి,భాస్కర్ రెడ్డి కోవేట్ఆది, భాస్కర,ఎస్ ఆర్ శీన, మండల మైనార్టీ నాయకులు మోహియోద్దీన్ అలీ ఖాన్,డిష్బ్రదర్స్ షఫీ, షబ్బీర్, సయ్యద్‌బాషా ఎండి యూసుఫ్, తాహిర్ అలీ పాల్గొన్నారు.

జగన్‌కే మళ్లీ పట్టం కడదాం:జడ్పీటీసీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : సీఎం జగన్ సారథ్యంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెడుతోందని ఎర్రగుంట్ల జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య ఉద్ఘాటించారు. మండల పరిధిలోని కలమల్ల-1 సచివాలయం పరిధిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న బాలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని గుర్తుచేశారు. ప్రభుత్వ సేవలు మరింత సులువుగా అందేలా చర్యలు తీసుకున్నారని గుర్తుకు తెచ్చారు. ఎన్నడూ లేని విధంగ సచివాలయాల ద్వారా నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలు చేరుతున్నాయని వివరించారు. అంతకుముందు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన బాలయ్య సంక్షేమ పథకాల లబ్ధిదారులతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రంతుల్లయ్య, తిప్పలూరు సహకార పరపతి సంఘం అధ్యక్షులు ఎస్.పుల్లారెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి వీరభాస్కర్‌రెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, గిరితో పాటు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

బోధిషావలికి పురస్కారం



విశాలాంధ్ర-పీలేరు:-పీలేరు కు చెందిన ప్రకృతి వ్యవసాయ శాస్త్రవేత్త బోధిషా వలిని బుధవారం తిరుపతిలోని ఆఫీసర్స్ క్లబ్ లో అభిలాష హెల్పింగ్ హాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జీవన సాఫల్య పురస్కారాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఆచార్య గార్లపాటి దామోదరం నాయుడు అధ్యక్షులుగా వ్యవహరించగా ముఖ్య అతిథులుగా డాక్టర్ ఎం భాస్కర్ రెడ్డి టీటీడీ విద్యాసంస్థల విద్యాశాఖ అధికారి, డైరెక్టర్ భారతీయ విద్యా భవన్ శ్రీ కందుల నరహరి, చైర్మన్ రీచ్ గ్లోబల్ ట్రస్ట్ గంగవరపు శ్రీదేవి లు వ్యవహరించారు.

సీపీఐ నిరసన దీక్షను జయప్రదం చేయండి

గోడ పత్రికలు విడుదల చేసిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-పీలేరు: కృష్ణ జలాల పునః పంపిణీ పై కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ తక్షణం రద్దు చేయాలని, రాష్ట్రంలో కరువు పీడిత మండలాల్లో సహాయక చర్యలు చేపట్టాలని నవంబర్ 20. 21 న సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో విజయవాడలో జరుగు 30 గంటల నిరసన దీక్షలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్ కోరారు. బుధవారం స్థానిక పీలేరు పట్టణంలో దీక్ష గోడపత్రికలను సీపీఐ నాయకులు విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణానది నీటి వివాదాలపై ఏర్పాటైన బిరావత్ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ప్రాజెక్టుల వారీగా 811 టీఎంసీలు కేటాయించగా విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ కు 512 టీఎంసీలు, తెలంగాణకు 299టీఎంసీలు వాడుకుంటున్నా యన్నారు. మిగులు జలాలను వాడుకునే వెసులుబాటును బ్రిజేష్ కుమార్ కాల రాయడంపై సుప్రీంకోర్టులో వ్యాజ్యము నడుస్తోందన్నారు. కోర్టులో కేసు పెండింగ్లో ఉండగా, బ్రిజేష్ కుమార్ తీర్పు అమల్లోకి రాకుండానే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఓట్ల రాజకీయాల కోసం రాష్ట్రాల మధ్య నీటి వివాదాలను జటిలం చేసి లబ్ధి పొందాలని చూస్తున్నదన్నారు. రాష్ట్రంలో కరవు సహాయక చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని కోరారు. రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తుంటే ముఖ్యమంత్రి రాష్ట్రంలో కరువు తక్కువే ఉందని అనటం పట్ల రైతుల పట్ల ముఖ్యమంత్రి కి ఉన్న చిత్తశుద్ధి భయటపడుతోందన్నారు.కరవు రైతులను ఆదుకోవడంలో రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపిం చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పీలేరు నియోజకవర్గ సహాయ కార్యదర్శి నరసిం హులు,జి.వెంకటేష్ సాలమ్మ, చిన్నప్ప, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయం పట్టుకున్న జగన్మోహన్ రెడ్డి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పుట్టిన ఊరు, గెలిచిన నియోజకవర్గం అయిన పులివెందుల వెళ్లాల్సి వచ్చినా జగన్ రెడ్డి గజగజా వణుకుతున్నాడు. పరదాలు, బారికేడ్లు, ముందస్తు అరెస్టులు, దుకాణాల మూసివేత, చెట్ల నరికివేత ఇన్ని చేసినా ఓట్లేసిన జనంని చూడాలంటే జగన్ రెడ్డికి భయం సొంత నియోజకవర్గ ప్రజల్ని ఎదుర్కోలేని పిరికి పంద జగన్ మోహన్ రెడ్డి తన ఎన్నికల ప్రత్యర్థి, టిడిపి ఇన్చార్జి బీటెక్ రవిని చూసినా భయపడుతున్నాడు. రాజకీయ కక్షసాధింపుకి పోలీసుల్ని పార్టీ కార్యకర్తల్లా వాడు కుంటున్నాడు. రవి అక్రమ అరెస్ట్ ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఆయనకి ఏం జరిగినా జగన్, పోలీసులదే బాధ్యత అని బొజ్జ రోషన్న వ్యాఖ్యానించడం జరిగింది. అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువ నాయకులు రితీష్ రెడ్డి బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జ రోషన్నని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ఈ సభా ముఖంగా టిడిపి నాయకులు తెలియజేయడం జరిగినది. ఈ సమావేశంలో బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర దివ్యాంగు ప్రధాన కార్యదర్శి శివ శంకర్, బద్వేల్ నాయకులు కొంకుల రాంబాబు, జిల్లా సెక్రెటరీ తిరుమల శెట్టి సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి వల్లాటి దానం, బండి ఓబులేసు, మరియు గోవిందాయ పల్లె నవీన్ కుమార్ మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

ఎస్టీయు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : ఎస్టియు ప్రాంతీయ కార్యాలయం పోరుమామిళ్ల నందు పోరుమామిళ్ల మండల అధ్యక్షులు కె.పుల్లయ్య ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్టియు జిల్లా అధ్యక్షుడు పి. రమణారెడ్డి మాట్లాడుతు గతంలో ఎస్టియు పోరుమామిళ్ల మండల శాఖకు అధ్యక్ష, ప్రధాన, ఆర్థిక కార్యదర్శులుగా పనిచేసిన ఎ. జయరామిరెడ్డి, జి. శ్రీనివాసులు, యస్. అబ్దుల్ హుస్సేన్ గారిని సన్మానిస్తూ వీరు గతంలో పోరుమామిళ్ల మండలంలో ఎస్టియు శాఖకు ఎనలేని సేవ చేసి సంఘాన్ని అభివృద్ధి పథంలో నడపడమే కాక, ఎస్టియు రాష్ట్ర, జిల్లా శాఖ ఏ కార్యక్ర మానికి పిలుపునిచ్చిన మండలం నుంచి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయుల హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు మండల శాఖను అభినం దించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ కన్వీనర్ వాక చంద్రశేఖర్ రాష్ట్ర కౌన్సిలర్ ఓ.చంద్రహాస రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.పి.కుల్లా యప్ప, టి. విజయ భాస్కర్, ఆర్థిక కార్యదర్శి బి. భాష, గౌరవ అధ్యక్షులు వి. జనార్ధన్ శెట్టి ,బి.సుబ్బారెడ్డి, బీఆర్ఎస్ చంద్రకుమార్ జిల్లా కౌన్సిలర్లు ఎం. నారా యణరెడ్డి, ఎల్. పుల్లారెడ్డి, ఆర్.గురయ్య, కె. గంగయ్య, రమణయ్య, ఎస్. జాఫర్, కాశినాయన, కలసపాడు మండలాల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు రవీంద్రబాబు, బాల ఓబయ్య, సి. వెంకట రెడ్డి, రీజనల్ కో- కన్వీనర్ కె. వెంకటసుబ్బయ్య, వి.వి.కృష్ణారెడ్డి యు.సుబ్ర మణ్యం యం. సి. గురయ్య, ఎ.జనార్ధన్ బాబుమరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన బాండగారాలు

విశాలాంధ్ర-పీలేరు: గ్రంథాలయాలు విజ్ఞాన బాండగారాలని పీలేరు గ్రంథాలయధికారి అమరనాథ్ తెలిపారు.56 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పీలేరు శాఖ గ్రంథాలయం నందు బుధవారం పుస్తక ప్రదర్శన నిర్వహించడం జరిగినదని తెలిపారు. పుస్తక ప్రదర్శనలో స్థానిక జడ్పీ హైస్కూల్ మెయిన్ స్కూల్)పాఠశాల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జడ్పీ హైస్కూల్ పాఠశాల ఉపాధ్యాయులు, ప్రముఖ కవి, రచయిత కె . భాస్కర్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి అమరనాథ్, బీడీసీల్. పి.మంజుల మరియు స్వీపర్, ఫాతిమాభి పాల్గొన్నారు.

కంది పంట పరిశీలన

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : లక్కిరెడ్డిపల్లె మండలంలోని దిన్నెపాడు గ్రామంలో కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ వై. పీరు సాహెబ్ మరియు జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం.వి .శ్రీకాంత్ బుధవారం కంది పొలాలను పరిశీలించారు. కంది మొగ్గ దశలో ఉండడం గమనించి ఇప్పుడు శనగపచ్చ పురుగు ఎక్కువగా ఉందని చెప్పారు. శనగపచ్చ పురుగు మొదటి దశ లార్వాలను గుర్తించి రైతులకు సూచనలు చేశారు. మొదటి దశ లార్వా నివారణగా ఒక మిల్లి నవలురాన్ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. కందిలో అక్కడక్కడా వెర్రి తెగులు సోకిన మొక్కలు గమనించి వాటిని పీకి వేసి దూరంగా వేసి కాల్చివేయాలని సూచించారు. కందిలో ముఖ్యంగా ఆశించే శనగపచ్చ పురుగు, మారుక మచ్చల పురుగు, కంది ఈగ నివారణ చర్యల గురించి సమగ్రంగా రైతులకు వివరించారు . మామిడి తోటల్లో ఈ సమయంలో చేపట్టాల్సిన చర్యల గురించి వివరించారు. తర్వాత మామిడిలో ఫ్రూట్ కవర్ల యొక్క ప్రాముఖ్య ప్రాముఖ్యత గురించి వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వై. పవన్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

20 లీటర్ల సారాయి స్వాధీనం

విశాలాంధ్ర-పీలేరు: 20 లీటర్ల సారాయి స్వాధీనంతో పాటు ఒకరిని అరెస్ట్ చేసి కేసు నమోదుచేశామని పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ. వై. గురుప్రసాద్ తెలిపారు. తమకు రాబడిన సమాచారము మేరకు కె వి పల్లి మండలము, ,రెడ్డివారి పల్లి కాలనీ, గ్యారం పల్లి గ్రామము వద్ద దాడులు చేయగా అదే గ్రామానికి చెందిన పి.జానకి రామ్, అను అతని వద్ద 20 లీటర్ల సారాయి కలిగి ఉండగా అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం అయినదని తెలిపారు. ఈ దాడులలో పీలేరు ఎస్ఈబి. ఎస్ఐ.లక్ష్మి నరసయ్య,హెడ్ కానిస్టేబుల్ ముని సుందరంకానిస్టేబుల్ లు సుధాకర్, బాలకృష్ణ, లు పాల్గొన్నారు.

రాయచోటిని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుపుదాం

విశాలాంధ్ర -రాయచోటి : రాయచోటి మున్సిపాలిటీని సమిష్టి కృషితో అభివృద్ధి పథంలో అగ్రస్థానంలో నిలుపుదామని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష అధ్యక్షతన జరిగిన మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ త్రాగునీరు, పారిశుధ్యం చర్యల మెరుగుదలకు కృషి చేయాలన్నారు. అజెండా, అదనపు అజెండాలపై చర్చించారు. కౌన్సిలర్లు చెప్పిన సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. అసంపూర్తిగా ఉన్న రహదారులను పూర్తి చేయాలన్నారు. పట్టణ సుందరీకరణకు సమిష్టి కృషి చేయాలన్నారు.టవర్ క్లాక్, సర్కిల్స్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.గడప గడప కు మన ప్రభుత్వం, 15వ ఆర్థిక సంఘాల క్రింద మంజూరైన పనులను త్వరితగతిన పూర్తిచేయుటకు చర్యలు తీసుకోవాలని అధికారులుకు, ఇటు కౌన్సిలర్లుకు సూచించారు.

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలి

విశాలాంధ్ర -రాయచోటి టౌన్:రాష్ట్రంలో ఎన్నో సంవత్సరాలుగా పోరాటాల ద్వారా సాధించుకున్న భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని, పెండింగ్లో ఉన్న క్లైములు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పి.ఎల్ నరసింహులు, ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ సలీం భాష డిమాండ్ చేశారు. బుధవారం రాయచోటి పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సలీం భాష సహాయ కార్యదర్శి హుస్సేన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేణు గోపాల్ రెడ్డి, ,భవన నిర్మాణ కార్మికులు నాయకులు మహబూబ్ బాషా నాయుడు బాబ్జి బి వెంకటేశ్వర్లు నాగేశ్వర్ వెంకటరమణ మీరజావలి మోహన్ ఉండాడి తదితరులు పాల్గొన్నారు.

జాకీర్ సొంత పార్టీలోకి రావడం సంతోషంగా ఉంది

శ్రీనివాస్ రెడ్డి మాధవరెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని 46వ డివిజన్లో టిడిపి నాయకులు పరిపాలనలో జాకీర్ హుస్సేన్ మళ్లీ సొంత పార్టీలోకి రావడం ఆనందంగా ఉందని తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి టిడిపి ఇన్చార్జి మాధవి రెడ్డిలు అన్నారు. బుధవారం నగరంలోని 46వ డివిజన్లో ఏర్పాటుచేసిన వారికి ధన్యవాదాలు. పలు కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరడం కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అభివృద్ధి కన్నా ఇప్పుడు అధికారంలోకి వస్తే మరెన్నో అభివృద్ధి పనులు చేస్తామని హామీ ఇచ్చారు వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి అభివృద్ధి సూన్యమని పేద ప్రజలకు ఎన్నో భారాలను మోపి పేదలను మరింత పేదలుగా చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే వచ్చిందన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఈ డివిజన్ అన్ని విధాల అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హరి ప్రసాదు, జిలాని కృష్ణారెడ్డి రాంప్రసాద్ రెడ్డి జమీల్, రవి, సుబ్బారెడ్డి, 46వ డివిజన్ ఇంచార్జ్ ఖాజా పీర్, యూనస్, భార్గవ్, రామచంద్రారెడ్డి టిడిపి ఆరో డివిజన్ ఇంచార్జ్ మహిళా నాయకురాలు వరద పార్వతి, లక్ష్మీ, టిడిపి కార్యకర్తలు అభిమానులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మోడల్ సిటీగా రాయచోటి పట్టణం అభివృద్ధి

విశాలాంధ్ర-రాయచోటి:రాబోయే రోజులలో రాయచోటి పట్టణాన్ని మోడల్ సిటీగా అభివృద్ధి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన వైయస్సార్ మున్సిపల్ సభాభవనాన్ని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష లు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరిష పిఎస్ మాట్లాడుతూ అన్నమయ్య నూతన జిల్లా ఇప్పుడిప్పుడే అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు. త్వరలో రాయచోటి పట్టణాన్ని రాష్ట్రంలోనే ఒక మోడల్ సిటీగా అభివృద్ధి చేయడం జరుగుతుందని ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. గతంలో రాయచోటిలో నీటి సమస్య అధికంగా ఉండేదని ప్రస్తుతం వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా పట్టణానికి నీటి సరఫరా చేస్తూ నీటి ఎద్దడి నివారించడం జరిగిందన్నారు. త్వరలో మున్సిపాలిటీకి శాశ్విత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు.

జిల్లాలో పకడ్బందీగా కులగణన కార్యక్రమం:కలెక్టర్

- నవంబర్ 27 నుండి డిసెంబర్ 10 వరకు కులగణన

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లాలో కులగణన కార్యక్రమం పగడ్బందీగా చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, వివిధ కుల సంఘాల పెద్దలు, ఎన్జీవోలతో కులగణనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 27 వ తేదీ నుండి డిసెంబరు 10 వరకు కులగణన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇందుకు సంబంధించిన అధికారులందరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని అన్ని కులాల ప్రజలందరూ పూర్తిగా సహకరించాలన్నారు. వాలంటీర్లకు మరియు సచివాలయ సిబ్బందికి ఈ కార్యక్రమం గురించి శిక్షణ ఇచ్చి కులగణన కార్యక్రమం డిసెంబర్ 10వ తేదీ లోపల పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఒక్క ఇల్లు కూడా మిస్ కాకుండా పక్కాగా ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, కెఆర్ఆర్సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీలేఖ, సోషల్ వెల్ఫేర్ డిడి జాకీర్ హుస్సేన్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సందప్ప, వివిధ కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర సమరయోధుల త్యాగం మరువలేనిది

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:గిరిజనల కొరకు పాటుబడి బ్రిటీష్ వారి పై పోరాడిన స్వాతంత్ర సమరయోధుల త్యాగం మరువలేనిదని జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి అబ్బలాం పేర్కొన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జన జాతీయ గౌరవ దివస్ (గిరిజన స్వాభిమాన ఉత్సవాలు 2023) నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి అబ్బలాం మాట్లాడుతూ....గిరిజన పోరాట యోధుడు బిర్సా ముండా గారి జయంతి నవంబర్ 15న సందర్భంగా జన జాతీయ గౌరవ దివస్ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. నవంబర్ 15 నుండి ఈ నెల 26 వరకు దేశవ్యాప్తంగా గిరిజన స్వాభిమాన ఉత్సవాలు 2023 నిర్వహించాలని కేంద్రం ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. గిరిజనుల కొరకు పాటుబడి స్వాతంత్ర సమరయోధులు త్యాగాలు మారువలేమన్నారు. బిర్సా ముండా 22 సంవత్సరాల వయస్సులో బ్రిటిష్ వారి పై పోరాటం చేయడం జరిగింది. ఇంకా ఎంతో మంది స్వతంత్ర సమరయోధులు బ్రిటిష్ వారి పై పోరాటం చేయడంతో ఈ రోజు మనందరం సుఖంగా ఉన్నామంటే అది వారి త్యాగఫలితమన్నారు. షెడ్యూల్డ్ తెగల సంక్షేమ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, వాటిని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. గిరిజన హక్కుల కోసం పోరాడిన యోధుడు ముండా తెగకు చెందిన ప్రజల రాజకీయ చైతన్యం కోసం కృషిచేసి వారిలో దేశభక్తి నింపిన వీరుడు బిర్సా ముండా అని కొనియాడారు. అంతకు ముందు జ్యోతి ప్రజ్వలన చేసి గిరిజన నాయకులైన బిర్సా ముండా, అల్లూరి సీతారామరాజు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్వాతంత్ర సమరయోధులు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.విశ్వనాద్ నాయక్, కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నిజామాబాద్ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్, లాంబడి హక్కులు జాతీయ నాయకులు శంకర్ నాయక్, ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకులు నక్క నారాయణ, రమణ, బంజారా నాయకులు అమరేంద్ర నాయక్, బిల్లు నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత కార్యాలయ సూపర్ డెంట్ సురేష్, గిరిజన గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్ లు చలపతి, లతా, గిరిజన నాయకులు, ఉపాధ్యాయులు, బాలికలు పాల్గొన్నారు.

క్రికెట్ స్టేడియం పనులను నాణ్యతగా చేపట్టాలి:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: జిల్లా కేంద్రంలో శరవేగంగా రూపుదిద్దుకుంటున్న క్రికెట్ స్టేడియంను సుందరంగా తీర్చిదిద్దాలని, పనులను నాణ్యతగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రాయచోటి మండలం దిగువ అబ్బవరం గ్రామ పంచాయతీ నక్కలవాండ్లపల్లి వద్ద నిర్మిస్తున్న క్రికెట్ స్టేడియం అభివృద్ధి పనులను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. స్టేడియం ల్యాండ్ స్కేపింగ్, స్టేడియం సరిహద్దుల చుట్టూ ఫెన్సింగ్ నిర్మాణం ఏర్పాటు, స్టేడియం ప్రధాన పెవిలియన్ భవన నిర్మాణ ప్రగతి, స్టేడియం నుండి ప్రధాన రోడ్డు నిర్మాణం తదితర అంశాలపై ఆ ప్రాంతం మొత్తం విస్తృతంగా కలియ తిరిగి పరిశీలించారు. ఇందుకు సంబంధించి రెవిన్యూ, ఆర్అండ్బి, మున్సిపల్ అధికారులను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వచ్చేనెల ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉన్నందున స్టేడియం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, స్టేడియం తో పాటు 2 టెన్నిస్ కోర్టులు, బ్యాడ్మింటన్ మరియు బాస్కెట్ బాల్ కోర్టు, రన్నింగ్, వాకింగ్ ట్రాక్ కూడా ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు హేమంతకుమార్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భార్య బలవన్మరణానికి కారణమైన

భర్త అరెస్ట్

విశాలాంధ్ర-మదనపల్లి: భార్య బలవన్మరణానికి కారణమైన భర్తను పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టుకు సంబంధించి మదనపల్లి 2టౌన్ ఎస్ఐ వెంకటేష్ తెలిపిన వివరాల మేరకు.. చిత్తూరు జిల్లా పలమనేరు వెలగటూరు కు చెందిన నీలకంఠరెడ్డి, మౌనికలు మదనపల్లి శ్రీరామ కళ్యాణ మండపం వద్ద అద్దింట్లో ఉంటూ ఫర్నీచర్ షాపు నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం మౌనిక భర్తతో గొడవపడి ఉరి వేసుకుని మృతి చెందింది. ఈ కేసులో ఆమె భర్త నీలకంఠారెడ్డి, మరిది శ్రీకాంత్ రెడ్డి, అత్త కృష్ణవేణమ్మలను బుధవారం అరెస్టుచేసి రిమాండ్కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

జీవో నెంబర్ 114

వెంటనే అమలు చేయాలి

విశాలాంధ్ర -రాయచోటిటౌన్: వైయస్సార్ సిపి ఎన్నికల మేనిఫెస్టో హామీ మేరకు కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయడానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలోని రాష్ట్ర శాసనసభలో, శాసనమండలిలో చట్టం ఆమోదించి, గవర్నర్ ఆమోదం పొందిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం 21 అక్టోబరు 2023 తేదిన విడుదల చేసిన జీవో నెంబర్ 114 ను వెంటనే అమలు చేయాలని ఏపి డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి బుధవారం ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన తర్వాత కాంట్రాక్టు ఉద్యోగులు మరణించడం జరిగిందని, అదే రెగ్యులర్ ఉద్యోగిగా మరణించినట్లైతే వారి కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇవ్వడం, ఆర్థిక ప్రయోజనాలు పొందియుండేవారని ఆయన తెలిపారు. కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగులు అర్ధాంతరంగా తనువు చాలించిన, కరోనాతో మరణించిన ఎటువంటి ఆర్థిక ప్రయోజనం గాని, ఎక్స్గ్రేషియోగాని ఇప్పటివరకు ఎవరికీ ఇవ్వలేదని ఆయన తెలిపారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగులకు 100 శాతం గ్రాస్ సాలరీ పునరుద్ధరించి వేతనాలు ఇవ్వడానికి ఇచ్చిన జీవో 167 అమలుకు నేటికీ నోచుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 114, జీవో నెంబర్ 167 లను సత్వరం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా వైయస్సార్ సిపి ఎన్నికల మేనిఫెస్టో 2019 హామీతో కాంట్రాక్టు ఉద్యోగులు ఓట్లు వేసి ముఖ్యమంత్రి పీఠం మీద కూర్చోవడానికి సహకరించిన వారిని వెంటనే రెగ్యులర్ చేసే ప్రక్రియ పరిపూర్తి చేసి కాంట్రాక్టు ఉద్యోగుల ఋణం తీర్చుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఏ కారణం చేతనైనా 2024 ఎన్నికలకు ముందుగానే కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులర్ ప్రక్రియ పూర్తికానిచో ప్రజల దృష్టిలో నారా చంద్రబాబు నాయుడు గారి లాగా మోసగాడిగాను,మాట తప్పిని వ్యక్తిగాను ముద్ర పడకుండా తస్మాత్ జాగ్రత్త పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

బీటెక్ రవి అరెస్టు ప్రజాస్వామిక చర్య : తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: పులివెందుల అసెంబ్లీ టిడిపి ఇన్ ఛార్జి బీటెక్ రవి అరెస్టు ప్రజాస్వామికమని పిసిసి మీడియా చైర్మన్ తులసి రెడ్డి పేర్కొన్నారు. వేంపల్లి లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ కు ఓటమి భయం పట్టుకుందన్నారు. ఎప్పుడో 10 నెలల క్రితం జరిగిన చిన్న సంఘటన సాకుగా చూపి ఇప్పుడు అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ఈ ఏడాది జనవరి 25వ తేదీన కడప విమానాశ్రయం చేరుకున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ కు స్వాగతం పలికేందుకు బీటెక్ రవి వెళ్లారన్నారు. అక్కడ జరిగిన ఈ చిన్న సంఘటనకు నేడు అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లు అన్న చందంగా పోలీసులు వ్యవహరించడం సరికాదన్నారు. అది కూడా నాటకీయ పరిణామంలో బీటెక్ రవిని ఆగస్టు చేయడం చూస్తే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అన్న అనుమానం వ్యక్తం అవుతుందన్నారు. ఇదంతా జగన్ కుటిల రాజకీయాల వల్ల జరుగుతుందని కానీ ప్రజా స్వామ్య బద్ధంగా జరగలేదని ఆయన స్పష్టం చేశారు. ఇప్ప టికైనా జగన్ ఇలాంటి కక్షపూరిత రాజకీయాలకు స్వస్తి పలకాలని తులసిరెడ్డి హితవు పలికారు.

సిఎం జగన్ పాలన దేశానికే ఆదర్శం: వైసీపీ

విశాలాంధ్ర-వేంపల్లె: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, జెసి ఎస్ మండల కన్వీ నర్ ఆర్.శ్రీనివాసులు (సర్పంచ్) పేర్కొ న్నారు. శుక్రవారం స్థానిక ఒకటవ సచివాలయంలో వై ఏపి నీడ్స్ జగన్(ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే) కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే సచివాలయ ఉద్యోగు లు, లబ్ధిదారులు, ప్రజాప్రతి నిధులతో కలిసి సచివాలయ పరిధిలో ఆయా పథకాలతో లబ్ధిపొందిన వివరాలు, సంక్షేమాభివృద్ధికీ సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ప్రతి ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్ల వైకాపా ప్రభుత్వ పాలన, మేనిఫెస్టో అమలు, వివిధ సంక్షేమ, అభివృద్ధి గురించి ప్రజలకు అవగాహన కల్పిం చారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ గాయత్రి హజ్ కమిటీ డైరెక్టర్ మునీర్,ఎంపిటిసిలు మణిగోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ , వార్డు సభ్యులు బికారి, వెంకటేష్ సచివాలయ కన్వీనర్ ఆదినారాయణ, నసీం భాష గృహసారధులు సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

గణిత శాస్త్రంలో పీహెచ్‌డీ ప్రధానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర శివారులోని కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో హ్యుమానిటీస్ అండ్ సైన్సెస్ (గణిత) విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న బి.వీర శంకర్‌కు రాయలసీమ విశ్వ విద్యాలయం (కర్నూలు) వారు పీహెచ్ డీ డిగ్రీని ప్రధానం చేశారని కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ విఎస్ఎస్ మూర్తి తెలిపా రు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ విఎస్ఎస్ మూర్తి మాట్లాడుతూ బి.వీర శంకర్ కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో గణిత విభాగంలో రిటైర్ అయిన విశ్రాంత ఆచార్యులు డాక్టర్ బి. రామ్ భూపాల్ రెడ్డి గారి పర్యవేక్షనలో " ప్లానర్ ఛానెల్‌లలో పోరస్ మీడియం ద్వారా అస్థిరమైన మాగ్న టో హైడ్రో డైనమిక్స్ ప్రసరణ ప్రవాహాలపై ఒక అధ్యయనం" అనే అంశంపై పరిశోధన చేయడం వలన రాయలసీమ విశ్వ విద్యాలయం, (కర్నూలు) పీహెచ్‌డీ పట్టాను ప్రధానం చేశారు. బి.వీర శంకర్ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు సెమినార్స్, వర్క్ షాప్స్, కాన్ఫరెన్స్‌లలో పరిశోధన పత్రాలను సమర్పించారు. ఈ పిహెచ్‌డీ డిగ్రీ పట్టాను పొందడం పట్ల కళాశాల కరస్పాండెంట్, సెక్రటేటరి కందుల రాజేశ్వరమ్మ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) ప్రధానాచార్యులు డాక్టర్ విఎస్ఎస్ మూర్తి, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి ప్రేమ్ కుమార్, హ్యుమానిటీస్ సైన్సెస్ విభాగాధి పతులు డాక్టర్ ఐ. శ్రీవాణి, సహచర కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పీహెచ్ డీ పొందిన వారిని అభినందించారు.

గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు అని, మేథోశక్తిని పెంపొందించే లోగిళ్లు అని.. పిల్లలను గ్రంథా లయాలకు వెళ్ళేలా ప్రోత్సహిం చాలని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులు పి. వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాల్లో భాగంగా.. రెండవ రోజు బుధవారం పుస్తక ప్రదర్శనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. విజ్ఞాన బాండాగారాలైన గ్రంథాలయాలను ఈ తరం విద్యార్థులు సద్వినియోగం చేసుకుని.. తమ మేథోశక్తిని పెంపొందిం చు కోవాలన్నా రు. అనీస్ దర్బారీ చెస్ అకాడమీ సౌజన్యం తో గ్రంథాలయాల వారోత్సవాల సందర్భంగా నిర్వహిం చిన చదరంగం పోటీలకు కడప పట్టణం లోని ప్రభుత్వ, ప్రవేట్ స్కూల్స్ నుండి జూనియర్స్ విభాగం నుండి 84 మంది, సీనియర్స్ నుండి 80 మంది పాల్గొనడము జరిగినది ఈ కార్యక్రమముకు 25 వ వార్డ్ కార్పొరేటర్ శ్రీ కె.సూర్యనారాయణ రావు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులరెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యస్.అమీరుద్దీన్, డిప్యూటీ లైబ్రేరియన్ పవన్ కుమార్, లైబ్రేరియన్లు బాబ్జి, సుబ్రహ్మణ్యం, సురేష్, నవాబ్, జేమ్స్, ఉద్యోగులు శ్రీనివాసులు సుబ్బమ్మ, రాంప్రతాప్, పాఠకులు, వివిధ కళాశాలలు పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి మరోసారి అవకాశం ఇస్తే రాష్ట్రం పాతాళానికే:టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ప్రజలు వైకాపాకు మరో మారు అవకాశం ఇస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పాతాళానికి పడిపోతుందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఆర్.కె నగర్లో బుధవారం యాటగిరి రాంప్రసాద్ ఆధ్వర్యంలో వైకాపా నాయకుడు రాజుతో పాటు 50 కుటుంబాల మహిళలు టిడిపిలోకి చేరడంతో వారికి కడప నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ రెడ్డప్ప గారి మాధవి, రాష్ట్ర నాయకుడు గోవర్ధన్ రెడ్డి, నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేశామని ఆయన గుర్తు చేశారు. డివిజన్ కార్పొరేటర్ నగర మేయర్ గా ఉన్నా, ఎమ్మెల్యేగా గెలిచి డిప్యూటీ సీఎం అయినా వారు ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఘోరంగా వైఫల్యం చెందారని ఆరోపించారు. జిల్లా పర్యటనలో సొంత నియోజకవర్గంలోనే జగన్ ప్రజలు గో బ్యాక్ అన్నారని, రాష్ట్రవ్యాప్తంగా వైకాపాలనను ప్రజలు తిరస్కరిస్తున్నారని చెప్పారు. కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి రెడ్డప్పగారి మాధవి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మహిళా అభ్యర్థిగా తనను ఆదరించి, టిడిపిని గెలిపిస్తే సమస్యలు పరిష్కరిస్తానని ఆమె స్థానిక ప్రజలకు భరోసా ఇచ్చారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికత కోసం చంద్రబాబు డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేశారని ఆయన గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతున్న అందరికీ 15000, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, టిడిపి నిర్ణయించిన మహిళా అభ్యర్థి రెడ్డప్ప గారి మాధవి గెలుపుకు సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

ప్రభుత్వం ద్వారా రైతులకు రూ.113కోట్ల లబ్ది: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు నియోజిక వర్గం లోని రాజుపాళెం మండలంలోని రైతులకు రూ.113కోట్ల 63లక్షల 88వేలు ప్రభుత్వం ద్వారా లబ్ది చేకూరిందని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ చైర్మెన్ ఛాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రామచల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఇటివల ప్రొద్దుటూరు మండలం, రాజుపాళెం మండలంలోని పంట పొలాలను పరిశీలించి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారన్నారు. చంద్రబాబు హయాంలో వ్యవసాయం దండుగా అని పేర్కొన్నారని గుర్తుచేశారు. వైఎస్సార్ వ్యవసాయం దండగా కాదు పండుగ అని రైతులకు మేలు చేసేవిధంగా పథకాలు అమలుచేశారన్నారు. వైఎస్సార్ తనయుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రైతు కుటుంబంలో జన్మించిన బిడ్డగా రైతు కష్టాలను తెలుసుకొని ఆర్‌బీకే సెంటర్లను ఏర్పాటు చేసి రైతులకు సబ్సిడీ ధరలతో విత్తనాలు, ఎరువులు, పనిముట్లు అందచేశారని, రైతులకు పంట రుణాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. గడిచిన 4సంవత్సరాల పాలనలో పంటనష్ట పరిహారం కోట్ల రూపాయలు చెల్లించాలన్నారు. పంట ఎండిపోకుండా మైలవరం జలాశయం నుండి నీటిని తెప్పించామని పేర్కొన్నారు. తెలుగుదేశం నాయకులు ఎన్నికలు సమీపిస్తున్నందున రైతుల పట్ల మొసలికన్నీరు కారుస్తున్నారని, రైతులు ఎవరు వారి మాటలు నమ్మలేదన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

జమ్మలమడుగు అభివృద్ధి భూపేష్‌తోనే సాధ్యం

విశాలాంధ్ర-కొండాపురం: 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం అని జమ్మల మడుగు టీడీపీ ఇంచార్జ్ భూపేష్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మండలం లోని కోనవారిపల్లె గ్రామంలో భవిశ్యత్తుకు గ్యారెంటీ- బాబు ష్యూరిటీ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెల్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలకు, యువతకు, నిరుద్యోగులకు, అన్ని రకాల వర్గాలవారికి అందించే పథకాల గురించి వివరించారు. మళ్లీ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని, రావణాసురుని రాజ్యంలా తయారుఅవుతుందని మండి పడ్డారు. కావున ప్రజలు ఆలోచించి తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సంధర్భంగా పలువురు మాట్లాడుతూ జమ్మలమడుగు భవిశ్యత్తు భూపేష్‌తోనే సాధ్యం అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, మండల కన్వీనర్ నాగేశ్వర్‌రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి రాంప్రసాద్‌రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాలాధారణ చేపట్టిన అయ్యప్ప గోవింద భక్తులు

విశాలాంధ్ర - సుండుపల్లి : కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా బుధవారం అయ్యప్ప మాలాధారణతో పాటు గోవింద స్వాములు మాలాధారణ దీక్ష చేపట్టారు స్థానిక శివాలయంలో బుధవారం ఉదయం అయ్యప్ప స్వామి గురుస్వామి ధనుంజయ రెడ్డి ఆధ్వర్యంలో 35 మంది అయ్యప్ప భక్తులు శబరిమలై అయ్యప్ప మాలాధా రణ దీక్ష చేపట్టారు అలాగే గోవింద మాలాధారణ గురుస్వామి ధర్మరాజు ఆధ్వర్యంలో దాదాపు పదిమంది కలియుగ ప్రత్యక్ష దైవమైన వెంకటేశ్వర స్వామి గోవింద మాల దరణ దీక్ష చేపట్టారు. దీంతో శివాలయం శివనామ స్మరణలతో పాటు అయ్యప్ప నామస్వరణాలు గోవింద నామస్మరణలతో మారు మోగింది. అలాగే కార్తీకమాసంలో దీపాలు వెలిగించే అందుకోసం మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆలయ సమీపంలో దీపాలు వెలిగించారు దీంతో శివాలయం భక్తులతో కిటకిటలాడింది.

ఘనంగా గ్రంథాలయ వార్షికోత్సవాలు

విశాలాంధ్ర-సిద్ధవటం : మండల కేంద్రమైన సిద్దవటంలో ఉన్న గ్రంధాలయంలో నవంబర్ 14వ తేదీ నుండి 20 తేదీ వరకు జరగబోయే వారోత్సవాల సందర్భంగా బుధవారం గ్రంధాలయంలో సిద్ధవటం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు పుస్తక ప్రదర్శన ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొన్నారు.మాదక ద్రవ్యాల అవగాహనపై జరిగే కార్యక్రమం లో విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారి లక్ష్మి, ఉపాధ్యాయులు రామలింగరాజు, హెచ్ఎం శ్రీరాములు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యతను పాటించండి: ఎంపీపీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్రం పరిధిలో ఉన్న ప్రభుత్వ వసతి గృహాలలో జరుగుతున్న మరమ్మత్తు పనులలో నాణ్యతను పాటించాలని మండల అధ్యక్షులు వీరనారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం జరుగుతున్న పనులను వసతిగృహ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కేటాయించిన పీఎంఎఫ్ నిధులతో 4వసతిగృహాలకు రూ.60లక్షలతో జరుగుతున్న మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని, పనుల్లో నాణ్యతను పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో వసతిగృహ అధికారులు మునెయ్య, నరసింహారెడ్డి, నారాయణ, వెంకటసుబ్బయ్య, జోగయ్య పాల్గొన్నారు.